హనీబీఎపి

సంపుటి 4, సంచిక 1

జులై-ఆగష్టు 2015

# పల్లెసృజన

గ్రామీణ సృజనా శక్తికి వెలుగుదారుల వేదిక

www.pallesrujana.org







## పోచంపల్లి చేనేతకు జీవం పోసిన మల్లేశం "లక్ష్మి ఆసు యంత్రం"





# చిన్నవి కూడా పెద్దవే!

## ఒక్కోసారి చిన్నవి కూడా ప్రభావం చూపుతాయి




ఒకసారి బుద్ధుడు 12 చిన్న జంతువులను పిలిచి "చైనా వారి 12 సంవత్సరాలకి మీ పేర్లు పెడతాను" అన్నప్పుడు జంతువులు చాలా ఆనందపడిపోయాయి. కాని, ఎవరి పేరు ముందు వ్రాయాలి? అన్న ప్రశ్న ఉదయించింది. "నేను తెలివైన దాన్ని కనుక ముందుగా నా పేరు వ్రాయాలి" అన్నది ఎలుక. "కాదు, నేను పెద్దగా ఉంటాను కనుక నా పేరు వ్రాయాలి" అన్నది ఎద్దు. తెలివి ముందా? ఆకారం ముందా అని చాలా సేపు వాదులాడుకున్నాయి. చివరికి ఎలుకే కొంచెం వెనక్కి తగ్గి "సరే ఆకారమే ముఖ్యమని ఒప్పుకుంటున్నాను, కానీ నా ఆకారం నీకన్నా ఆకర్షణీయంగా ఉంటుంది" అన్నది. "ఏమిటీ! ఒక చిన్న ఎలుక తన ఆకారంతో అందరినీ ఎలా మెప్పిస్తుంది" అన్నది ఎద్దు. "సరే ప్రజల వద్దకి వెళ్దాం, వారే నిర్ణయిస్తారు. ఎక్కువ మంది ఎవర్ని మెచ్చుకుంటే వారే విజేత" అన్నది ఎలుక.

"ఎలుక నీకన్నా చిన్నదే కానీ, ప్రజలు ఎవర్ని నిర్ణయిస్తారో చూద్దాం. ఎవరు తమ ఆకారంతో ఎక్కువ మందిని ఆకర్షిస్తారో వారినే విజేతగా ప్రకటిస్తాను" అన్నాడు బుద్ధుడు. తన పెద్ద ఆకారంమీద నమ్మకమున్న ఎద్దు సంతోషంగా ఒప్పుకుంది. అప్పుడు ఎలుక "ఓ దేవా, ఎద్దు ఒప్పుకుంటే ప్రజల ముందుకు వెళ్ళేముందు నాదొక కోరిక తీర్చు. అందరూ అనుకుంటున్నట్లు నేను ఎద్దుకన్నా చిన్నదాన్నే అయినా, తాత్కాలికంగా నా ఆకారాన్ని రెండింతలు పెంచేటట్లు వరం ప్రసాదించు" అన్నది.. బుద్ధుడు "అంగీకారమేనా" అని ఎద్దును అడిగాడు. అందుకది "నాకేం అభ్యంతరం లేదు, ఎలుక ఆకారం రెండింతలైనప్పటికీ దానికన్నా నా ఖారం పదిరెట్లు పెద్దగా వుంటుంది" అన్నది. సరే ఎద్దు, రెండింతలు ఆకారం గల ఎలుక ప్రజల ముందుకు వెళ్ళాయి. చూసినవారంతా ఆశ్చర్యంగా అరె ఈ ఎలుక ఎంత పెద్దగా ఉందో! అన్నారే తప్ప సాధారణ ఆకారంలో వున్న ఎద్దుని ఎవ్వరూ పట్టించుకోలేదు. అలాంటి ఎడ్లని వాళ్ళు ఎన్నో చూశారు కనుక దానిలో వారికి ప్రత్యేకత ఏమీ కనిపించలేదు.

ఆవిధంగా చిన్న ఆకారం కలదైనా ఎలుక ప్రజలని మెప్పించి, చైనావారి క్యాలెండర్‌లోని నెలలలో మొదటి నెలగా మారింది.

స్థానిక ఇన్నోవేషన్లకు గుర్తింపు ఇవ్వడానికి అవి ఎంత ప్రత్యేకంగా ఉండాలి? లేక వాటి ప్రాముఖ్యతను సంపూర్ణంగా అర్థం చేసుకోవడానికి అవి ఆవిర్భవించిన సందర్భాన్ని మార్చాలా? ప్రకృతి, సామాజిక మార్పు, మానవతా దృష్టితో కూడిన పెద్ద గొలుసులో ఎంతకాలం మనం అతి ప్రధానమైన చిన్న లింకులను విస్మరిస్తాం?

**– హనీబీ 9(1)–1998**

# పల్లెసృజన

సంపుటి-4 సంచిక - 1

జులై-ఆగష్టు 2015



**సంపాదకవర్గం**

ప్రధాన సంపాదకులు :
బ్రిగేడియర్
పోగుల గణేశం (రిటైర్డ్)

సంపాదకులు :
జమ్మలమడక శశిమోహన్

ఉప సంపాదకులు :
పల్లె వీర రాఘవ రెడ్డి

సలహాదారులు :
డా. కె.ఎల్. రావు
ప్రొ. అనిల్ గుప్త
డా. గీర్వాణి
శ్రీ పి. చంద్రకాంత్ శర్మ
జాగర్లమూడి దుర్గాప్రసాద్
శ్రీమతి అరుణ గణేశం
శ్రీ జమ్మలమడక శ్రీకర్

కార్టూన్లు :
వెంకట్


## ఈ సంచికలో...


- ఎడారిని పచ్చదనంతో నింపిన 'సుందారాం' - 3
- వేల కళ్ళల్లోని అశువులని తుడిచిన 'మల్లేశం ఆసు యంత్రం' - 5
- బ్యాగ్ దొంగతనాలకు చెక్ - 12
- ఒక భారతీయ సగటు రైతు కథ - ధారావాహిక - 14
- 8వ జాతీయ ద్వైవార్షిక పోటీలు - 18
- సంవేదనతో సాంప్రదాయ జ్ఞానాన్ని పంచుతున్న యువ రైతు సూర్య - 25
- 'పల్లెసృజన' ప్రగతి - 29
- మీ గ్రామ 'పల్లెసృజన' సభ్యత్వాన్ని కొనసాగించండి - 30
- స్పందన - 32

**కవర్ లోపలి పేజీల్లో ....**
హనీబీ కథ
'నా కుటుంబాన్ని ఆదుకుంది ఈ లక్ష్మీ ఆసు యంత్రం'
- లింగమ్మ, చౌటుప్పల
**మధ్య పేజీ :**
భారత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం గారికి నివాళి
ప్రతి పేజీలో
**అబ్దుల్ కలాం గారి సూక్తులు**



ఎడిటోరియల్ అడ్రస్ :
పల్లెసృజన, 102,
వాయుపురి,
సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్.
పిన్- 500 094.
ఫోన్ :
040-27111959
98660 01678

E-mail :
editor@pallesrujana.org
www.pallesrujana.org

డి.టి.పి. & డిజైనింగ్ :
నరేంద్ర గ్రాఫిక్స్, హైదరాబాద్.
040- 40029002
81257 99904
E-mail :
narendragrafixhyd@gmail.com



## HoneyBee Regional Collaborators & Publications

**Honey Bee C/o Prof. Anil Gupta**
Indian Institute of Management
Vastrapur, Ahmedabad - 380 015.
Gujarat, India. Ph.: 91-79-26324927, Fax : 91-79-26307341
E-mail : honeybee@sristi.org. http://www.sristi.org

**Aama Akha Pakha (Oriya)**
**Dr. Balaram Sahu,**
3R BP 5/2, BP Colony, Unit-8,
Bhubaneswar-751 012.Orissa.
E-mail : balaram_sahu@hotmail.com

**Hittalagida (Kannada)**
**Dr. T.N. Prakash**
Department of Agricultural Economics,
University of Agricultural Economics,
GKVK, Bangalore-560 065.
E-mail : prakashtnk@yahoo.com

**Num Vali Velanmai (Tamil)**
**P. Vivekanandan,**
SEVA, 45, T.P.M.Nagar,
Virattipathu, Madurai - 625 010.
Tamil Nadu, India.
Phone: 0452 - 238 09 43(O), 0452- 238 36 19 ®
e-mail: vivekseva@gmail.com

**Loksarvani (Gujarati) and**
**Sujh-Bujh Aas Paas ki (Hindi)**
SRISTI, P.O. Box No. 1550.
Ambawadi, Ahmedabad - 380 015.
E-mail : loksarvani@sristi.org
sujhbujh@sristi.org

**Ini Karshakan Samsarikkatte**
**(Malayalam)**
**James T J,**
Peemade Development Society,
Peermade, Idukki-685 531, Kerala.
E-mail : pedes@md2.vsnl.net.in



Printed & Published by **Brig. Pogula Ganesham,** Owner and Printed at **M/s Narendra Graphics,** 1-5-1055/2/14, Flat No. 102, B. Block, Silver Springs Residency, Saibaba Nagar, Old Alwal, Secunderabad - 500 010. Ph.: 81257 99904 and Published at 102, Vayupuri, Sainikpuri Post, Secunderabad-500 094, A.P. Ph.: 040-27118555, Mobile : 098660 01678. Editor Sri J. Sesimohan.

# హరిత విప్లవం నుండి నిరంతర హరిత విప్లవానికి...

ఇరవయ్యవ శతాబ్దంలో ప్రవేశ పెట్టిన "హరిత విప్లవం" మనదేశ ప్రజలలో అమోఘమైన విశ్వాసాన్ని, ఆహార సమృద్ధిని, రైతాంగ అభివృద్ధిని సాధించింది. సైన్సు ప్రజల జీవనభృతిని ఎంత ప్రభావితం చేయగలదో చూపించింది. దీనివల్ల వ్యవసాయ రంగమే కాకుండా దానికి సంబంధించిన ఎరువులు, విత్తనాలు, రవాణా వగైరా ఎన్నో రంగాల్లో కూడా అభివృద్ధి చెప్పుకోదగ్గ స్థాయిలో వచ్చింది. హరిత విప్లవం సాధించటానికి వ్యవసాయ రంగంలో సబ్సిడీలు ప్రవేశ పెట్టబడ్డాయి. వ్యవసాయాన్ని యాంత్రీకరించే క్రమంలో ట్రాక్టర్లు, ఇతర ఆధునిక పరికరాలు ప్రజలకు ప్రభుత్వం సబ్సిడీపై అందజేయటం ప్రారంభించింది. దీని ప్రభావంగా 1965-66లో వరి ధాన్యం ఉత్పత్తి 31 మిలియన్ టన్నులైతే, 2014-15లో అది 107 మిలియన్ టన్నులకు పెరిగింది. అదేవిధంగా గోధుమ ఉత్పత్తి కూడా 10 నుండి 96 మిలియన్ టన్నులకు ఈ 50 యేళ్ళలో పెరిగింది. ఈ గణాంకాలవల్ల మనకు తెలిసేదేమంటే గోధుమ ఉత్పత్తి 9 రెట్లు పెరిగితే అదే యాభై సంవత్సరాలలో వరి ఉత్పత్తి మూడు రెట్లు మాత్రమే పెరిగిందన్న సంగతి గ్రహించాలి. కాని ఈ యాభై ఏళ్ళలో మన జనభా నాల్గు రెట్లయింది. వ్యవసాయం చేసే భూమి రెట్టింపయింది. రైతుల సంఖ్య పెరిగింది, టెక్నాలజీవల్ల నీరు తోడటం, సేద్యం చేయడం కొంత సులభంగా, తక్కువ సమయంలో చేయగలుగుతున్నారు. కొంతవరకు ఎగుమతులు పెరిగాయి, దిగుమతులు తగ్గాయి. ఆహార రక్షణ ఏర్పడింది. కరువులు అరుదయ్యాయి. ఇవన్నీ జాతీయ స్థాయిలో కనిపించే సత్యాలు, అభిప్రాయాలు, సాధించిన ప్రగతులు.

ఈనాటి రైతన్న జీవితం, పైన చెప్పినంత ఆనందంగా సమృద్ధిగా, పుష్కలంగా లేదు. ఇప్పుడున్న సమస్యలు వేరు. అవి దుర్భరంగా, అసాధ్యంగా, అపరిష్కృతంగా ఉన్నాయి. సైన్సు పెట్టుబడులను పెంచిందే కాని తగ్గించలేదు. దాంతో పూర్వకాలంలో లేని అధిక పెట్టుబడి రైతులకు శాపంగా పరిణమించింది. గ్రామాల్లో అప్పులు ఇచ్చే రాక్షసుల బారినుండి రైతులను కాపాడటానికని ప్రభుత్వం బ్యాంకు రుణాలు, మైక్రో ఫైనాన్స్‌లు, కో-ఆపరేటివ్ సంస్థలు లాంటి అనేక సదుపాయాలను ప్రవేశపెట్టింది. దాంతో రైతుకు డబ్బు అప్పుగా లభించే అవకాశాలు పెరిగాయి. ఉత్పత్తి అధికంగా వస్తుందన్న ఆశతో రైతు సైంటిస్టుల మాటలు విని అప్పు చేసి మరీ పెట్టుబడి పెడుతున్నాడు. అధిక ఉత్పాదన తప్పకుండా వస్తుందని ఏ సైంటిస్టూ చెప్పలేడు. సైంటిస్టులు చెప్పే అధిక పెట్టుబడి విధానాలు, లభించే అప్పు, అధిక ఉత్పత్తి వస్తుందన్న ఆశ, మద్దతు ధర, ప్రభుత్వ ధాన్య సేకరణ లాంటి పాలసీలున్నా రైతు ఒక పద్మవ్యూహంలోకి పడిపోతున్నాడు. అతనిని ఎలా బయటకు తీయాలో ఎవరికీ తెలియటం లేదు.

"హరిత విప్లవం" అనేది జన్యు మార్పిడి చేసిన విత్తనాలను వాడటంతో ప్రారంభమైంది. డా. స్వామినాథన్ గారు తన స్ఫూర్తి, విజ్ఞత, దూరదృష్టి వల్ల మన దేశానికి మొట్టమొదటి సారిగా మెక్సికో నుండి గోధుమ విత్తనాలను, తైవాన్ నుండి వరి విత్తనాలను తెప్పించి హరిత విప్లవానికి నాంది పలికారు. ఈ విత్తనాల నుండి వచ్చే మొక్కలలో ఎక్కువ రసాయన ఎరువులు, ఎక్కువ నీరు ఉపయోగించుకునే గుణం ఉండటంవల్ల సైంటిఫిక్ పద్ధతుల్లో ఉత్పత్తి ఎక్కువ రావడం ప్రారంభమైంది. రైతులు ఉత్సాహంతో రసాయన ఎరువులు వాడి వ్యవసాయాన్ని సాగించారు. కొత్త విధానాలకు నూతన పంటలకు ఆధునిక పరికరాలతో ప్రయోగాలు చేసారు, కొంతవరకు ఆర్థిక లాభాలు కూడా పొందారు.

అన్నీ తెలిసిన డా. స్వామినాథన్ హరిత విప్లవం వల్ల భూములకు, పర్యావరణానికి కలిగే నష్టాల గురించి కూడా అప్పుడే ప్రభుత్వాన్ని, సైంటిస్టులను, పారిశ్రామిక వేత్తలను హెచ్చరించారు. తద్వారా వ్యవసాయ రంగంపై దుష్ప్రభావాల గురించి అందరికీ వివరించారు. ఇంకా వివరిస్తూనే వున్నారు. 90 ఏళ్ళు నిండిన డా. స్వామినాథన్ 'హరిత విప్లవం' నుండి మనం "నిరంతర హరిత విప్లవాని"కి మారాలని గత ముప్పై ఏళ్ళుగా శ్రమిస్తూనే ఉన్నారు.

డా. స్వామినాథన్ చెప్పినట్లుగా "నిరంతర హరిత విప్లవం" అనివార్యమే అయితే ప్రభుత్వం, పరిశ్రమలు, సైంటిస్టులు వారి కార్యదిశను సానుకూలంగా మార్చుకుంటున్నారా? దానికై ప్రభుత్వేతర సంస్థలు, సాంఘిక శాస్త్రవేత్తలు ఒత్తిడి తెస్తున్నారా? రాజకీయ పక్షాల మ్యానిఫెస్టోల్లో దీనికని ఏమైనా స్థానం కల్పించారా? వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో, జాతీయ పరిశోధనా సంస్థల్లో ఈవిషయానికి తగ్గ దిశాగత మార్పులేమైనా చేశారా? లేక డా. స్వామినాథన్ గారి ఉపదేశాన్ని కేవలం విని, ఏమి చేయకుండా ఊరుకున్నారా?

పర్యావరణానికి హాని జరగకుండా వ్యవసాయంలో అధికోత్పత్తి సాధించడమే "నిరంతర హరిత విప్లవం" అని డా. స్వామినాథన్ గారు పదేపదేగా చెప్పారు. దీన్ని పాటించకుండా "హరిత విప్లవం" పద్ధతులనే అనుసరిస్తూ నిర్విరామంగా వ్యవసాయం చేస్తూ, భూమి సారాన్ని సంరక్షించే పద్ధతులు అవలంభించకుండా సాగు చేస్తే దేశంలోని భూములన్నీ ఎడారులుగా మారుతాయని హెచ్చరించారు. నిర్లక్ష్యంగా నీటి వినియోగం, విపరీతంగా రసాయనిక ఎరువులు, పురుగు మందులు, ఫంగిసైడ్‌లు, హెర్బిసైడ్‌ల వాడకం మన భూములను వ్యవసాయ యోగ్యం కాకుండా చేస్తే, కోట్లాది రైతు కుటుంబాలకు మెల్లమెల్లగా జీవనభృతి కోల్పోయే ప్రమాదముంది. అందుకే భూసారాన్ని కాపాడుకుంటూ వ్యవసాయం చేయటమే దీనికి ప్రత్యామ్నాయం.



ప్రభుత్వం, పార్టీలు, సైంటిస్టులు, పారిశ్రామికవేత్తలు, రైతులు డా. స్వామినాథన్ గారి సలహాని పాటించి భవిష్యత్ తరాలకు ఆహార భద్రత కలిగిస్తూ మనల్ని మనం రక్షించుకోవటమే 90 సంవత్సరాల డా. స్వామినాథన్ గారికి మనదేశం ఇవ్వగలిగిన కానుక.

వర్షాభావం వల్ల తల్లడిల్లుతున్న రైతాంగానికి త్వరలో వర్షాలు కురిసి వారి బాధలను కొంతైనా తగ్గించి ఉపశమనం కల్గుతుందన్న ఆశతో మనసారా వారి క్షేమాన్ని, సమృద్ధిని కోరుతూ.....

భవదీయ

బ్రిగేడియర్ (రిటైర్డ్) పోగుల గణేశం

కష్టాలు నిన్నుసాధించటానికి రాలేదు.... నీ శక్తి సామర్థ్యాలను బయటకు తీసి నిన్ను నీవునిరూపించుకునేందుకే వచ్చాయి...

# ఎడారిని పచ్చదనంతో నింపిన 'సుందారాం'
## గుర్తింపుకు నోచుకోని విజయవంతమైన ప్రయోగం



'సుందారాం'ని అటు శాస్త్రవేత్తలు కానీ, ఇటు ప్రభుత్వం కాని ఎవ్వరూ గుర్తించటం లేదు.

బైటనుంచి చూస్తే ప్రతి గ్రామం ఒకేలా కనిపిస్తాయి కానీ కొంతకాలం గ్రామంలో వుంటేనే అక్కడి రైతుల గొప్పతనాన్ని తెలుసుకో గలుగుతాము అంటారు అహమ్మదాబాద్ లోని ఎన్.ఐ.ఎఫ్.కు చెందిన ఇన్నోవేషన్ అధికారి డా. నితిన్ మౌర్య. స్థానికంగా వుండే వ్యక్తులలో ఎంతో ప్రతిభ దాగివుంది కానీ, దాన్ని మనం ఎంతో ఓపిగ్గా గుర్తించాల్సి వుంటుంది. ఈ పంథాలోనే మా ఎన్.ఐ.ఎఫ్. పయనిస్తూ వుంటుంది అంటారాయన. రైతులు సాధారణంగా ప్రభుత్వం మమ్మల్ని పట్టించుకోవటం లేదని వాపోతూ వుంటారు. కానీ వారిలోనే పెద్దపెద్ద శాస్త్రవేత్తలకి తీసిపోని ప్రతిభ దాగివుందని తెలుసుకోరు.

రాజస్థాన్ లాంటి ఎడారి రాష్ట్రంలోని వర్షాధార భూములున్న శిఖర్ ప్రాంతంలోని రైతు సుందారాం. పొడి నేలల్లో వ్యవసాయం చేసే, చెట్లు పెంచే ఒక నూతన పద్ధతికి శ్రీకారం చుట్టాడాయన. అతను చెప్పినదాని ప్రకారం తాను చేసిన ఈ ప్రయోగాలు తన పూర్వీకులు గత 30 సంవత్సరాల నుంచి తెలిసీ తెలియక చేసిన పద్ధతులకే కొంత మార్పు చేసి తాను వాడుకున్నానని అంటారు. మొక్కలు నాటిన తర్వాత అవి మొదటి 15 రోజులు బ్రతకడం ముఖ్యం. ఆ సమయంలో వాటిని జాగ్రత్తగా కాపాడుకోవాల్సి వుంటుంది అని చెప్పారాయన.

అతను కొత్త ఢిల్లీలోని 'ఇండియన్ అగ్రికల్చరల్ రీసర్చ్ ఇన్‌స్టిట్యూట్' లో మెట్ట ప్రాంతంలో సాగు పద్ధతులపై జరిగిన ఒక శిక్షణకి హాజరయ్యాడు. ఆ శిక్షణా కాలంలో అతను పొలాలలో తేమ లేకపోవటానికి రెండు ప్రధాన కారణాలుంటాయని తెలుసుకున్నారు. తాను తెలుసుకున్న దానిని నిర్ధారించుకోవటం కోసం ఒక క్రమ పద్ధతిలో ప్రయోగాలు చేయాలని నిర్ణయించుకున్నారు.

**వర్షం వచ్చినపుడు పక్షులన్నీ నీడను వెతుక్కుంటాయి కానీ గద్దలు వర్షానికి తడవకుండా మేఘాల పైనుంచి ప్రయాణిస్తాయి.**

దానిలో భాగంగా ఆయన తన భూమిని మూడు రకాలుగా విభజించాడు. దున్నినది, దున్ననిది, దున్నకుండా కలుపు నియంత్రించేది. వ్యవసాయ భూమి పై పొరల్లో తేమ ఆవిరై పోవటం ముఖ్యంగా మెట్ట ప్రాంత వ్యవసాయంలో పెద్ద సమస్యగా వుంటుంది. ఎటువంటి భూమి అయినా రేగడి అయినా, ఒండ్రుమట్టి నేలలైనా భూమిలోపల ఒక అడుగు వరకు సాధారణంగా తేమ ఆవిరైపోతూ వుంటుంది. అయితే ఒక అడుగుకన్నా లోపల ఇసుక నేల అయితే 60 శాతం వరకు, అదే ఒండ్రుమట్టి నేల అయితే 100 శాతం వరకు తేమ వుంటుంది. కలుపు మొక్కలు భూమిలోని తేమను లాగివేయటం వలన ప్రధాన పంటకు నీరు తక్కువైపోతుంది. తరచూ కలుపు తీయటం వలన ఇసుక నేలల్లో 40 శాతం వరకు, అదే ఒండ్రుమట్టి నేలల్లో అయితే 25% వరకు తేమని రక్షించుకునే అవకాశం వుంటుంది. మనం చేయవలసిం దల్లా భూమిలో ఒక అడుగు వరకు ఎప్పుడూ తేమ ఉండేలా చూసుకోవటం. దీన్ని వెంట వెంటనే కలుపు తీసివేయటం వలన సాధించుకోవచ్చు. నేను రైతులకు చెప్పే సలహా ఏమిటంటే తొలకరి జల్లులు పడిన 15 రోజుల తర్వాత భూమిని లోతుగా దున్ని, కలుపు మొక్కలు ఎప్పటికప్పుడు తీసివేయాలి. తిరిగి దున్నటం అన్నది కూడా చాలా ముఖ్యమైన తప్పనిసరిగా చేయాల్సిన ప్రక్రియ. వానలు వచ్చే పది పదిహేను రోజుల ముందుగానే ఈపని చేయాలి. 15 x 15 x 15 సెం.మీ. కొలతలతో గుంతలు వరుసగా త్రవ్వాలి. పాలిథిన్ సంచులలోని మొక్కలను తీసి ఈ గుంతలలో నాటాలి. ఇక్కడ గమనించాల్సింది ఏమిటంటే మొక్కలు నాటిన వెంటనే నీరు పోయాలి. తర్వాత ఎప్పుడో కాదు.

అటవీ శాఖవారు ఉపయోగించే పద్ధతులకన్నా మొక్కలు నాటితే ఖర్చులని 50 నుండి 70 శాతం వరకు తగ్గించుకోవచ్చు. మొక్కలు కూడా ఎక్కువ శాతం బ్రతుకుతాయి అంటారాయన. ఇంత మంచి పద్ధతి చెప్పినా కూడా ప్రభుత్వ సంస్థలు దీనిని గుర్తించటం లేదు అంటారు సుందారాం. ఒక ప్రభుత్వ సంస్థలేమిటి, స్వచ్ఛంద సంస్థలు కూడా ఈ విషయంలో తనకి చేయూతనివ్వటం లేదని వాపోయాడు.

సుందారాం తాను కనుగొన్న ఈ కొత్త పద్ధతిలో 50 వేలకు పైగా చెట్లు నాటి ఎడారి ప్రాంతమైన రాజస్థాన్‌ని పచ్చదనంతో నింపాడు. తాను చేసిన ఈ పద్ధతిని బేరీజు వేసి ఒక నివేదిక ఇవ్వండి అని ఎంతోమంది శాస్త్రవేత్తలని, సంస్థలని కోరాడు. కానీ ఎవ్వరూ ముందుకువచ్చి అతని విన్నపాన్ని పట్టించుకోలేదు. నాయీ పద్ధతిలో కొంత వాలులో, మూసివేసిన గనులలో, నదీ తీరాలలో, బంకమట్టి పొలాలలో చెట్లు నాటి పరీక్షించాలనుకుంటున్నాను. అవసరమైతే కొన్ని మార్పులు చేసుకోవటానికి కూడా సిద్ధంగా ఉన్నాను. ఇది ఇంకా కోరికగానే ఉండిపోయింది నాకు. అయినా ఎప్పటికైనా తీర్చుకుంటాను అని చెప్పారు.

ప్రభుత్వానికి ఇతని పద్ధతి గురించి వివరిస్తూ ఎవరైనా అధికారులు వచ్చి దీనిపై తమ అభిప్రాయాలు చెప్పండి అని వ్రాసిన ఉత్తరాలకి జవాబు రాలేదు. కనీసం ఉత్తరాలు అందినట్లు కూడా సమాచారం లేదు. ఏదియేమైనా తనపని తాను చేసుకుంటూ పోతూనే వున్నాడు. రాజస్థాన్ లాంటి ఎడారి ప్రాంతాన్ని చెట్లతో నింపి పచ్చగా చేయాలన్నదే ఆయన ధ్యేయం. ఎవరు సహాయం చేసినా, చేయక పోయినా తన సంకల్పం కొనసాగుతునే వుంటుంది అంటారు సుందారాం.

ఎన్.ఐ.ఎఫ్.కు చెందిన డా. నితిన్, సుందారాం లాంటి ఎంతోమంది ఇన్నోవేటర్లకి ప్రభుత్వ అధికారుల నిర్లిప్తత వల్ల, శాస్త్రవేత్తల నిరుత్సాహం వల్ల రావలసిన గుర్తింపు రాకుండా పోతోంది. ఎన్.ఐ.ఎఫ్.లో నా అనుభవంతో చెప్తున్నాను. నిజమైన క్షేత్రస్థాయి శాస్త్రవేత్తలకి వారు పడ్డ శ్రమకి తగ్గ గుర్తింపూ రావటం లేదు. ఈ పద్ధతి మారాలి. దానికోసమే ఎన్.ఐ.ఎఫ్. నిరంతరం కృషి చేస్తోంది అని వివరించారాయన.

ఈ విషయంలో ఇంకా వివరాలు కావాల్సిన వారు సంప్రదించాల్సిన చిరునామా : శ్రీ సుందారాం, శికర్ జిల్లా, రాజస్థాన్. సెల్ నెం. : 094149 01764 లేదా డా. నితిన్ మౌర్య గారిని ఇ–మెయిల్ : : nitinnif@gmail.com and info@nifindia.org లేదా ఫోన్ నెం. 079-26732456 మరియు 26732095 లో సంప్రదించవచ్చు.

**నేను గెలవాలి అని గట్టిగా నిర్ధారించుకుంటే ఎప్పటికీ ఓడిపోవు.**

# వేల కళ్ళల్లోని అశువులని తుడిచిన 'మల్లేశం ఆసు యంత్రం'



నల్గొండ జిల్లా ఆలేరు గ్రామానికి చెందిన చింతకింది మల్లేశం ప్రఖ్యాతి పొందిన పోచంపల్లి చీరలు నేయటానికి 'ఆసు పోయటం' (చిటిక వేయటం) కొరకు తన తల్లి పడ్డ కష్టాన్ని గమనించి దానిని తీర్చటం కోసం ఒక యంత్రాన్ని రూపొందించిన విషయం, దానికి తన తల్లి పేరే "లక్ష్మీ ఆసు యంత్రం" అని పెట్టడం గురించి గతంలో పల్లెసృజన పత్రిక ద్వారా మీకు విదితమే.

'పల్లెసృజన' సహకారంతో ప్రజల్లోకి వెళ్ళిన, మల్లేశం సృష్టించిన "లక్ష్మీ ఆసు యంత్రం" వేలాది మందికి మేలు చేస్తోంది అన్న విషయం మీ అందరితో పంచుకుంటున్నందుకు మాకెంతో ఆనందంగా ఉంది.

పల్లెజ్ఞానం సమాజాన్ని ఎంత ప్రభావితం చేస్తుందో తెలియజేయటానికి లక్ష్మీ ఆసుయంత్రం ఒక చక్కటి ఉదాహరణ. దాదాపు పదివేల కుటుంబాలను చేనేత నుండి వేరు కాకుండా, వారికి జీవనభృతిని కల్పించిందీ ఆసు యంత్రం. ఆసుపోసేవాళ్ళు లేక మూతపడబోతున్న పోచంపల్లి చేనేత వ్యవస్థను కాపాడి ఇన్ని సంవత్సరాలు ప్రపంచంలోని మహిళలకు అద్భుతమైన చీరలను అందించిందీ ఆసు యంత్రం. చేనేత కుటుంబాల వేలకొద్ది కూతుళ్ళను స్కూలు విద్యతో ఆపకుండా కళాశాల, విశ్వవిద్యాలయ స్థాయికి తీసుకువెళ్ళిందీ ఆసు యంత్రం. పోచంపల్లి చీరల్లో నాణ్యత, కొత్త డిజైన్లు రావటానికి కూడా తోడ్పడిందీ యంత్రం. వేల కుటుంబాలు ఆర్థికంగా అభివృద్ధి చెంది, వారి సంతానాన్ని చక్కగా పెంచుకోవటానికి దోహదం చేసిందీ ఆసు యంత్రం. లింగమ్మ లాంటి వేలాంటి ఒంటరి మహిళలకు చుక్కాని అయిందీ ఆసు యంత్రం.

నిశ్శబ్దంగా, అర్థవంతంగా, పేద నేత కుటుంబాల్లో మమేకమై వారిలో ఒక సభ్యుడిగా స్థానం సంపాదించిందీ యంత్రం. చింతకింది మల్లేశం తన తల్లి కష్టాన్ని దూరం చేయటానికి తయారు చేసిన ఈ యంత్రం పోచంపల్లి చేనేత కుటుంబాలకు పెన్నిధిగా మారింది. గ్రామీణ శాస్త్రజ్ఞుల జ్ఞానం ఎంత శక్తివంతమో, ప్రజల జీవితాలను ఎంత ప్రభావం చూపిస్తుందో తెలియటానికి చక్కటి ఉదాహరణమే ఈ 'లక్ష్మి ఆసు యంత్రం'.

**మనిషికి జీవితంలో కష్టాలు కూడా ఉండాలి. ఎందుకంటే ఆ సమయంలోనే సుఖాలను గురించి ఆలోచిస్తాడు.**



మొదటి ఆసుయంత్రం 2000 సంవత్సరంలో ఒక పోచంపల్లి నేత కుటుంబానికి అందించాడు. కాలక్రమేణా అతను దానిని అభివృద్ధి చేస్తూ ఇంకా సులభంగా, నాణ్యతతో, తక్కువ ధరలో వుండి పని చేసే యంత్రంగా రూపు దిద్దటానికి, దానిలో ఎలక్ట్రానిక్ పద్ధతిని కూడా ప్రవేశ పెట్టాడు. ఈవిధంగా ఇప్పటివరకు 750కి పైగా 'లక్ష్మీ ఆసు యంత్రాలను' సరఫరా చేశాడు. దీనివల్ల 10వేల మగ్గాలకు ఈ ఆసు మిషన్‌లు జీవనాధారం కల్పిస్తున్నాయి. ఈ యంత్రం వల్ల గత పదిహేను సంవత్సరాల్లో వేల కుటుంబాలు ఆర్థికంగా బలపడ్డాయి.

చింతకింది మల్లేశం పల్లెసృజనకి పరిచయం అవటము, అతని ప్రతిభని గుర్తించి ఎన్.ఐ.ఎఫ్.కి పరిచయం చేయటము, తర్వాత అతనికి భారత రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్ గారి ద్వారా జాతీయ స్థాయి ఇన్నోవేషన్లలో ప్రథమ బహుమతి రావటం మొదలైన విషయాలు కూడా పల్లెసృజన పత్రిక ద్వారా మీకు తెలియజేశాం.

తెలుగువారి గౌరవాన్ని జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిన మల్లేశం అక్కడితో ఆగక అంతర్జాతీయ స్థాయిలో కూడా తనదైన పద్ధతిలో ముద్రవేశాడు. ఫోర్బ్స్ లిస్ట్‌లో మల్లేశం పేరును చేర్చి ఎం.ఐ.టి., యు.ఎస్.ఎ. వారు ఆయన ఇన్నోవేషన్‌కి అంతర్జాతీయ గుర్తింపునిచ్చారు. చైనానుండి వచ్చిన ఆహ్వానంపై మల్లేశం ఒక వారం రోజులు ఆ దేశపు గ్రాస్‌రూట్స్ ఇన్నోవేటర్స్‌తో జ్ఞానం పంచుకున్నాడు. ఇతను రూపొందించిన 'లక్ష్మీ ఆసు యంత్రం' పోచంపల్లి చీర నేసే పద్ధతిలో చాలా ముఖ్యమైన పాత్ర పోషిస్తోంది. నేతగాళ్ళకి ముఖ్యంగా మహిళలకి ఆసు పోయడంలో చాలా శ్రమను తగ్గిస్తుంది. సాధారణంగా చేతితో ఆసు పోయడానికి 4 నుండి 5 గంటలు పడితే, ఈ యంత్రం ద్వారా కేవలం 2 గంటల్లోనే ఆ పని పూర్తయిపోతుంది. ఇక్కడ సమయం ఆదా చేయటం కాదు ముఖ్యం. ఆసుపోసే మహిళల శారీరక శ్రమను తగ్గించటానికి ఎంతో ముఖ్య సాధనంగా అవతరించింది. ఈ యంత్రం వాడటం వలన మహిళలకు కొంత సమయం ఇతర దైనందిక పనులు చేసుకోవటానికి వీలు కలుగుతోంది. కుటుంబం చక్కదిద్దుకోవటానికి ఈ యంత్రం చాలా ఉపయోగకరంగా మారింది.

ఇంత ఉపయోగకరమైన ఈ లక్ష్మీ ఆసు యంత్రాన్ని నలుగురికీ అందజేయటం కోసం దీనిని కొందరికి నేరుగా విక్రయించడం జరిగింది. కొందరికి స్వచ్ఛంద సంస్థలు, సేవా తత్పర వ్యక్తుల సౌజన్యంతో అందజేయటం జరిగింది. ఈ దశలో ఇంకా ఎక్కువ మందికి దీనిని అందజేయాలనే సంకల్పంతో 'పల్లెసృజన' "ఆసు కుటుంబం" ప్రయోగం చేసింది. ఈ పద్ధతిలో కొన్ని యంత్రాలను కొంతమంది నేత కార్మికులకు అందజేస్తారు. వారు సులభ వాయిదాల పద్ధతిలో దాని అప్పు తీరుస్తారు. ఆ డబ్బుతో ఇంకొన్ని యంత్రాలను కొని ఇంకా ఎక్కువమందికి ఇదే వాయిదాల పద్ధతిలో అందజేయటం జరుగుతోంది. ఈవిధంగా అనేక పద్ధతుల ద్వారా దాదాపు 200 ఆసు యంత్రాలను ఇప్పటికే అందజేయటం జరిగింది. ఈ ప్రక్రియ గత నాలుగైదు సంవత్సరాల నుంచి జరుగుతోంది. ఇప్పుడు 'పల్లెసృజన' నేత




**సూర్యుడిలా వెలగాలి అనుకుంటే ముందు సూర్యుడిలా కాలడం నేర్చుకో.**



కార్మికుల శ్రమను తగ్గించడానికై ఉద్దేశించబడిన ఈ ఆసు యంత్రం ప్రభావం వారిపై ఎంతవుందో తెలుసుకునే ప్రయత్నంలో వారిని కలవాలని నిశ్చయించుకుని 2015 ఆగస్టు 11వ తేదీన 'చౌటుప్పల' గ్రామంలోని 'పద్మశాలి యువజన సంఘం' కార్యాలయంలో ఈ ఆసు యంత్రాన్న ఉపయోగిస్తున్న కొంతమంది మాస్టర్ వీవర్స్‌ను కలుసుకోవడం జరిగింది. ముందుగా బ్రిగేడియర్ గణేశం గారు 'పల్లెసృజన' తరుపున తాము వచ్చిన ఉద్దేశ్యాన్ని వివరిస్తూ "మీకు ఈ ఆసు యంత్రం వలన కలిగిన లాభాలు, మీ కుటుంబాలపై దీని ప్రభావం గురించి వివరించ"మని అడిగాడు. దానికి వారు చెప్పిన అనుభవాలను మీ ముందుంచుతున్నాము. బృందంలోని సభ్యులు శ్రీకర్, శశిమోహన్, వీర రాఘవ రెడ్డిలు కూడా వారి అనుభవాలను వారి మాటల్లోనే చెప్పమని ప్రోత్సహించారు. ఆ వివరాలు....

**రఘునాథం, చౌటుప్పల, ఫోన్ : 98488 21762**



2001కి ముందు నాదగ్గర ఒకటి రెండు మగ్గాలుండేవి. ఆసు పోసే వారు లభించక చాలా ఇబ్బందులు పడేవాడిని. ఒకవేళ దొరికినా చాలా శ్రమ, ఖర్చు, సమయం పట్టేవి. అప్పుడు నేను ఈ లక్ష్మీ ఆసు యంత్రాన్ని కొన్నాను. దానితో శ్రమ చాలా తగ్గింది. ఖర్చులూ తగ్గాయి. ఇప్పుడు ఈ యంత్రం వలన ఆసుపోయే మహిళలకి చాలా శ్రమ తప్పింది. డిజైన్లూ అందంగా వస్తున్నాయి, నాణ్యతా పెరిగింది. ఖర్చులు తగ్గాయి కనుక ఆర్థికంగా కూడా బాగానే వుంది. ముఖ్యంగా మా ఇంట్లో ఆడవాళ్ళకి నేతపనే కాక, ఇంటిపనులు చేసుకోవడానికి తగ్గ సమయం చిక్కుతోంది. నేను నా మగ్గాల సంఖ్యను కూడా పెంచుకోగలిగాను.

**రావూరు శ్రీనివాసులు, పోచంపల్లి, ఫోన్ : 90309 03062**



నాకు 6 మగ్గాలుండేవి. అప్పట్లో బైటవారిని కూడా పిలిపించి ఆసు పోయించే వాడిని. ఎంతమందిని పిలిచినా, పని తెమిలేది కాదు. సమయానికి నేత మగ్గాలకి ఆసుపోసి చిటికలను అందించలేని స్థితిలో నేతపని కుంటుపడే పరిస్థితి ఉండేది. 2002లో నేనీ ఆసు యంత్రం కొన్నాను. పని చాలా సులువైంది. సమయానికి నేయటానికి చిటికలను అందించ గలిగటంతో నాలో ఆత్మవిశ్వాసం పెరిగింది. 2004లో మెరుగు పర్చిన యంత్రాన్ని కూడా కొన్నాను. పని బావుండటంతో 2006లో మరో ఎలక్ట్రానిక్ ఆసు యంత్రాన్ని కొన్నాను. ఇప్పుడు 40 మగ్గాలకు తగ్గ చిటికలను అందించ గలుగుతున్నాను. ఆరు మగ్గాల నుండి 40 మగ్గాలకు పని అందించ గలుగు తున్నాను అంటే ఇది కేవలం ఆసు యంత్రం వల్లనే సాధ్యమైందని నేను నమ్ముతున్నాను. అన్నిటికన్నా ఆనందం దీనివలన పని తగ్గటమే కాక, ఎంతోమందికి పని దొరుకుతోంది. నా కూతుర్ని చక్కగా చదివించుకో గలుగుతున్నాను.

**కాటపర్తిని నర్సింహులు, వెల్లంకి ఫోన్ : 98485 21016**



2001లో నావద్ద 6 మగ్గాలుండేవి. ఆసు పోయటా నికి ఆడపిల్లలను తీసుకువచ్చి శిక్షణ ఇచ్చి పని చేయించుకునే వాడిని. వారు

ఒకరిని ఓడించడం చాలా సులువు, మరొకర్ని గెలుచుకోవటమే చాలా కష్టం.

కొంతకాలం చేసి పెళ్ళిల్లు చేసుకుని వెళ్ళిపోయే వారు. నేను మళ్ళా వేరే పిల్లలను తెచ్చుకొని ట్రైనింగ్ ఇవ్వాల్సి వచ్చేది, వాళ్ళూ పెళ్ళి చేసుకుని వెల్లిపోయేటోల్లు. నాకనిపించేది.... ఎవరికన్నా పెళ్ళి కావాల్నంటే నాదగ్గర ఆసుపోస్తే చాలు అని.... నవ్వుకునేవాళ్ళం. ఇట్లా కాదని ఒక ఆసుయంత్రం కొన్నాను. ఇప్పుడు నాకే కాక, బయటి మగ్గాలకి కూడా పని అందించ గలుగుతున్నాను. నా పిల్లలను బి.టెక్ చదివించుకున్నాను. ఒకామె క్యాట్ పరీక్షకి తయారౌతోంది కూడా. కొడుకు కూడా చదువుతున్నాడు. పాత ఆసు యంత్రాలలో (తడక మిషన్) శబ్దం వచ్చేది. కానీ ఇప్పుడు తయారు చేసిన యంత్రాలలో అసలు శబ్దమే రాదు, చాలా నాణ్యతతో పని జరుగుతోంది. ఇంకా ఆర్థికంగా బాగుపడ్డామా అంటే పడ్డామనే చెప్పాలి. కానీ ఒక్కటి మాత్రం నిజం. కష్టపడి పని చేస్తే శ్రమకు తగ్గ ఫలితం తప్పక వస్తది. నిజం చెప్పాల్నంటే పోచంపల్లిలో ఇంకా పని జరుగుతోందంటే ఈ ఆసు యంత్రం పుణ్యమేనని చెప్పాలి. ఇప్పుడు ఆసు పోయడానికి నేను ఎవర్నీ పిలవాల్సిన అవసరం లేదు. శ్రమ తగ్గింది కనుక ఇంట్లోవాళ్ళే చేసుకోవచ్చు. నిజం చెప్తున్నాను ఈ ఆసు యంత్రం వల్లనే మా పిల్లలకి మంచి భవిష్యత్తు ఇవ్వగలిగాను.

**గంజి మోహన్, చౌటుప్పల. ఫోన్ : 98494 59256**



ముందు మాది ఉమ్మడి కుటుంబంగా ఉండేది. ఇంట్లో చాలామంది ఉడేవాళ్ళం. ఇంట్లో వున్నవాళ్ళు, బైటివాళ్ళు కలిసి ఆసు పోసేవాళ్ళం. క్రమంగా ఇంట్లో ఎవరికి వాళ్ళమైపోయాం. నాకు అప్పుడు తెలిసింది ఆసు పోయటంలో కష్టం. అంతకు ముందే మల్లేశంతో పరిచయం ఉండటంతో అతనివద్ద ఒక ఆసుయంత్రం కొన్నాను. మా ఇంట్లో ఇన్వర్టర్ ఉంది, ఇప్పుడు నిరాటంకంగా ఆసు పోసే పని జరిగిపోతోంది. అది లేకపోయినా కరెంటు పోతే చేతితో తిప్పుకునే సౌకర్యం కూడా ఈ యంత్రానికి ఉంది. ఈ ఆసు యంత్రం రాకపోయివుంటే చుట్టుపక్కల మగ్గాల సంఖ్య బాగా తగ్గిపోయేది. పోచంపల్లి 'టై & డై' పద్ధతికి జీవం పోసి నిలబెట్టిందనే చెప్పాలి ఈ ఆసు యంత్రం.

**గోసిక రవికుమార్, చౌటుప్పల.**

**ఫోన్ : 99486 28091**



2002లో ఈ యంత్రం కొనక పూర్వం నావద్ద నాలుగైదు మగ్గాలుండేవి. ఆసు పోయటం కుదరక ఒకప్పుడు బయటే ఆసు పోయించేవాడ్ని. ఆసు పోసిన ఆ చక్రాన్ని తీసుకు రావటానికి అర కిలోమీటరు నడవాల్సి వచ్చేది. ఇప్పుడు ఆ శ్రమంతా తప్పింది. పని బావుండటంతో రెండో యంత్రం కూడా కొన్నాను. ఆసు పోయటం సులభం అవటంతో చుట్టుపక్కల మగ్గాల సంఖ్య కూడా పెరిగింది. నేననుకుంటాను.... ఈ ఆసు యంత్రం ఈ చుట్టుప్రక్కల ప్రాంతాల్లో వెయ్యి కుటుంబాలకి శ్రమ తగ్గించి, జీవనోపాధి కల్పిస్తోందని. శ్రమతో కూడిన ఆసుపోయటం అన్నది లేకపోతే మగ్గాలమీద నేయటానికి చాలామంది ముందుకు వస్తారు. చేనేత పని సీజన్‌మీద ఆధారపడి వుంటుంది. గిరాకీలు బావున్నా, పండగ సీజన్‌లో నేతవాళ్ళు పనికోసం మాదగ్గరకు వస్తారు. గిరాకీ లేనప్పుడు నేతగాళ్ళను వదులుకోవటం ఇష్టం లేక మేము వాళ్ళ దగ్గరకెళ్ళి పని కల్పిస్తాము. ఒకళ్ళమీద ఒకళ్ళు ఆధారపడే పని కదా ఇది! ఏదియేమైనా పోచంపల్లి చీరలకి మా మల్లేశం ఆసుయంత్రం ఒక గొప్ప వరమనే చెప్పాలి.

**కటకం నరహరి, పోచంపల్లి.**

**ఫోన్ : 95819 51912**



నాకు ఒక మగ్గం ఉండేది. మరొక కిరాయి మగ్గంమీద కూడా పని చేయించేవాడిని. చాలా మంది చుట్టుప్రక్కల ఈ ఆసుయంత్రం ఉపయోగించటం చూశాను.

అందరికీ సమానమైన ప్రతిభ ఉండకపోవచ్చు కానీ ప్రతిభను పెంచుకునే అవకాశాలు అందరికీ సమానమే.

ఇది కొనే తాహదు నాదగ్గర లేదు. కొనాలని కోరిక ఉండేది. ఆ సమయంలోనే విజయ మేడం గారు 'పల్లెసృజన'తో మాట్లాడి నాకీ యంత్రాన్ని అందజేశారు. వారికి నా కృతజ్ఞతలు. ఇప్పుడు ఐదారు మగ్గాలకు తగ్గ పనిని అందించ గలుగుతున్నాను. ముందు దీనికి కరెంటు చాలా ఖర్చవుతుందేమోనని భయపడే వాడిని. ఈ యంత్రం వాడటం వలన పెద్దగా కరెంటు ఖర్చు ఏమీ కాదు. దీనిని నడపటం ఎంత సులభం అంటే మహిళలు, చిన్నపిల్లలు కూడా దీనిని ఆడుతూ పాడుతూ నడుపుతారు. ఇదివరకు ఒక చీరకు ఆసుపోస్తే రూ. 70 వరకు చెల్లించాల్సి వచ్చేది. ఇప్పుడు కేవలం 50 రూపాయలకే రెండు చీరలకి ఆసు పోయగలుగుతున్నాము. రాజ్‌కోట్ రకం చీరలు వచ్చి పోచంపల్లి రకం కొంచెం వెనకబడింది. కానీ ఇప్పుడు రెండిటినీ కలిపి కొత్తరకం పోచంపల్లి చీరలు తీసే ప్రయత్నంలో వున్నాము. మొత్తానికి ఈ ఆసు యంత్రం మగ్గాలకి పని కల్పించటమే కాక, కేవలం ఆసు పోసే వారికి కూడా ఉపాధిగా నిలుస్తోంది. ఈవిధంగా చెప్పాలంటే ఈ ఆసుయంత్రం పోచంపల్లి చీరల విధానంలో ఒక విప్లవాన్నే తీసుకు వచ్చింది.

**గోష ప్రభాకర్, చౌటుప్పల. ఫోన్ : 99516 64401**



నేను 2005 నుంచి ఆసు యంత్రం వాడుతున్నా. అప్పటినుంచి ఇప్పటివరకు ఎలాంటి మరమ్మతులు అవసరం లేకుండా పని చేస్తూనే వుంది. కాకపోతే ఆసు పోయడానికి తక్కువ సమయం తీసుకున్నా, దాన్నుండి దారాలు తీయటానికి ఎక్కువ సమయం పడుతోంది. దానికి నేనిచ్చే సలహా రెండు స్పేర్ చక్రాలు పెట్టుకోండి. మీపని ఆగకుండా జరిగిపోతో వుంటోంది. నేను 4 మగ్గాలతో ప్రారంభించి 13 మగ్గాల స్థాయికి ఎదిగాను అంటే ఈ ఆసు యంత్రం వల్లనే అని ఖచ్చితంగా చెప్పగలను.

**వేముల ధనుంజయ, చౌటుప్పల.**
**ఫోన్ : 98481 75445**



ఒక్కటే మాట చెప్తా. 2004లో ఒక యంత్రం కొన్నా, ఇప్పుడు నాదగ్గర రెండు యంత్రాలు న్నాయి. రెండు మగ్గాల నుండి 20 మగ్గాలకి ఎదిగా. ఇంతకన్నా ఏం చెప్పాలి? మల్లేశానికి థ్యాంక్స్ చెప్పాల.

**గంజి వెంకటేశం, చౌటుప్పల.**
**ఫోన్ : 90309 55994**



2006 నుండి ఇప్పటి వరకు ఏ సమస్య లేకుండా ఈ యంత్రాన్ని వాడుతునే వున్నాను. మా కుటుంబం ఏ చీకూ చింతా లేకుండా సుఖంగా ఉన్నామంటే అది మల్లేశం ఆసుమిషన్ వల్లనే అని చెప్పాలి.

**గుడికాల భాస్కర్, చౌటుప్పల.**
**ఫోన్ : 90307 50552**



2006లో ఎలక్ట్రానిక్ యంత్రం కొన్నాను. ఇప్పుడు దాదాపు 10 మగ్గాలకు తగ్గ పని నిరంతరంగా అందించ గలుగుతున్నాను. పోచంపల్లికి ఈ ఆసు యంత్రం జీవం పోసి నిలబెట్టిందనే చెప్పాలి.

**ఎలగండ్ల నర్సింహ, పోచంపల్లి.**
ఫోన్ : 97051 05714



నాకు ఒక స్వంత మగ్గం, ఒక కూలి మగ్గం ఉండేది. దానికి ఆసు పోయడానికి నా భార్య చాలా ఇబ్బంది పడేది. మల్లేశం నాకు బంధువు. కానీ నాకు యంత్రం కొనే స్థోమత లేదు. అప్పుడు మల్లేశం ఫరవా లేదు అని ఆసు కుటుంబంలో నా భార్యను

**మీ ప్రమేయం లేకుండా మీరు ఏదీ సాధించలేరు. మీ ప్రమేయమే ఉంటే ఎప్పటికీ ఓడిపోలేరు.**



# నా కుటుంబాన్ని ఆదుకుంది ఈ 'లక్ష్మీ ఆసు యంత్రం'

ఎలా చెప్పాలో తెలియటం లేదు.... దాదాపు 25 సంవత్సరాల క్రితం అనుకోని పరిస్థితులలో నా భర్తనుండి దూరమయ్యాను. చౌటుప్పలకు సమీప గ్రామమైన 'వెల్లంకి గ్రామం' నుండి ఇక్కడికి వలస వచ్చాను. నాకు ఇద్దరు కూతుళ్ళు... భార్గవి, నర్మద. బ్రతకటానికి ఏమి చేయాలో తోచలే... ఎలా జీవించాలో అర్థం కాలే.... జీవితమే అంధకారమైంది. పిల్లల్ని ఎలా పెద్దవాళ్ళను చెయ్యాలి? ఎలా చదివించలి? అసలు మేమెలా బ్రతకాలి?.... అన్నీ ప్రశ్నలే, అన్నీ సమస్యలే.

మాది చేనేత కుటుంబం. మాకు తెలిసిన పని అదే. మాకు మగ్గాలు లేవు. ఆసు పోయటం ఒక్కటే తెలుసు. ఎంత చేసినా రెండు పూటలా గడిచేది కాదు. పిల్లల్ని పస్తు పెట్టాల్సి వచ్చేది. అప్పుడే మల్లేశం సార్ తయారు చేసిన ఆసు యంత్రం గురించి తెలిసింది. నాకున్నదంతా ఫణం పెట్టి యంత్రాన్ని కొనుక్కున్నాను. వేళా విశేషం ఏమోగాని అది కొన్న తర్వాత, ఉపయోగించడం ప్రారంభించిన తర్వాత చాలా మార్పులు జరిగాయి. చేతినిండా పని దొరికింది. అదీ బైటకి వెళ్ళకుండా, ఇంట్లో నా అంతట నేనే చేసుకునే పని. నాకు తెలిసిన పని.

ఇప్పుడు చేతినిండా పని. మేమిప్పుడు తిండికి బాధ పడాల్సింది లేదు. క్రమంగా బాకీలు తీర్చేసి, ఒక చిన్న ఇల్లు కొనుక్కున్నాను. పిల్లల్ని ఒకరిని డిగ్రీ, ఇంకొకర్ని ఎం.టెక్ చదివించాను. నెలకి పదివేలకు పైగా సంపాదించుకో గలుగుతున్నాను. చుట్టుప్రక్కల గ్రామాలైన ఎల్లంకి, కొయ్యలకూడెం, నేలపల్లి, చౌటుప్పల చేనేత కార్మికులకి నూలు ఆసు పోసిస్తూంటాను. నేను సంపాదించుకోవటమే కాక, వారికీ ఉపాధి ఇచ్చిన దానిని అవుతున్నాను. ఈ యంత్రం నడపటానికి శ్రమేమీ లేదు. తనపని అది చేసుకుంటుంది. నా ఇంటిపనులు నేను చేసుకుంటాను. రిపేర్లు లేవు. చిన్నవేవైనా వచ్చినా నేనే స్వంతంగా చేసుకోగలను. పది సంవత్సరాల క్రితం కొన్న యంత్రంతో పని బాగా జరుగుతున్నా, పని వత్తిడి పెరగటంతో నాలుగు సంవత్సరాల క్రితం మరో యంత్రాన్ని కొన్నాను.

నిజంగా ఈ ఆసు యంత్రం నా కుటుంబాన్ని నిలబెట్టింది. **-లింగమ్మ**, చౌటుప్పల, నల్గొండ జిల్లా.





**మీరు మీ కర్తవ్యానికి సెల్యూట్ చేస్తే ఇంకెవరికీ సెల్యూట్ చెయ్యవలసిన అవసరం లేదు.**
**కానీ మీరు మీ కర్తవ్యాన్ని పొల్యూట్ చేస్తే అందరికీ సెల్యూట్ చెయ్యాల్సి వస్తుంది.**



సభ్యురాలిని చేసి నెలకు రూ. 500 చెల్లిస్తే చాలు అని నాకు ఆసు యంత్రాన్ని అందించాడు. ఇప్పుడు 8 మగ్గాలకి తగ్గ పని ఇవ్వగలుగుతున్నాను. ఎలక్ట్రానిక్ యంత్రానికి త్వరగా మరమ్మత్తులు జరగాలంటే ఒక అదనపు ఎలక్ట్రానిక్ బాక్స్‌ను ఉంచుకుంటే యంత్రం చెడిపోయి నపుడు ఆ బాక్స్‌ను రిపేరుకు ఇచ్చి అదనంగా ఉన్న బాక్సుతో పని నిరాఘాటంగా జరుపుకుంటూ వుండవచ్చు.

ఈ కార్యక్రమ అనంతరం స్థానిక చేనేత సంఘం వారు ఇన్నోవేటర్ మల్లేశంకు "మార్కండేయ స్వామి" దేవాలయం పాలకవర్గం ఆధ్వర్యంలో సన్మానించి జ్ఞాపికను బహూకరిస్తూ మొత్తం నల్గొండకే కాక, దేశానికే పేరు తెచ్చిన తమ ప్రాంతవాసి మల్లేశాన్ని వేనోళ్ళ కొనియాడారు.

'పల్లెసృజన' తలపెట్టిన ఈ జ్ఞాన ఉద్యమాన్ని సమాజం, వ్యవస్థ ఇలాంటి అత్యంత ప్రభావం గల ఇన్నోవేషన్లను పరికించి, సంస్థాగతం చేస్తుందని ఆశిద్దాం. ●

## పల్లెసృజన కార్యాలయంలో ఇన్నోవేషన్ల విస్తృత కేంద్రం

**దేశవ్యాప్తంగా పునాదిస్థాయి ఇన్నోవేటర్లు (గ్రామీణ శాస్త్రవేత్తలు) తయారు చేసిన ఇన్నోవేషన్ల ప్రదర్శన 'పల్లెసృజన' కార్యాలయంలో ఏర్పాటు చేయడమైనది. ఈ ప్రదర్శనను పాఠశాల, ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు, రైతులు సందర్శిస్తున్నారు. రైతులు ఈప్రదర్శనను చూస్తే వారికి అవసరమైన పనిముట్లను గుర్తించి వాటిని లాభకరంగా వినియోగించుకునే అవకాశం లభించటంతో పాటు, దేశీయ జ్ఞానానికి చేయూతను అందించిన వారవుతారు. మీ సమస్యలను పల్లెసృజనతో చర్చించవచ్చు.**



విక్రం రాథోడ్ సైకిల్ పంపు





రోషన్‌లాల్ విశ్వకర్మ చెరుకు కణుపులను కత్తిరించే సాధనం





గోపాల్ భీసే సైకిల్ నాగలి





మల్లేష్‌సోలార్ స్ప్రేయర్, లైటు ఫ్యాన్ల రిమోట్

హైదరాబాద్ వచ్చినపుడు
'పల్లెసృజన' కార్యాలయాన్ని
తప్పక దర్శించండి.
ముందుగా మా కార్యాలయానికి
సందేశాన్నిస్తే మీ సందర్శనను అర్థవంతంగా చేస్తాం.
'పల్లెసృజన' కార్యాలయం చిరునామా :
67, రోడ్ నెం. 2, వాయుపురి,
సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ - 500 094.
ఫోన్ : 040-27111959,
సెల్ : 96528 01700.



## సెక్యూరిటీ అలారంతో బ్యాగ్ తయారు చేసిన సంపత్

# బ్యాగ్ దొంగతనాలకు చెక్

ఆదిలాబాద్ జిల్లా, తాండూర్ మండలం లోని మాదారం-3 గ్రామానికి చెందిన 'సంపత్'ది ఒక పేద కుటుంబం, తాను 8వ తరగతి చదువుతుండగానే తన తండ్రి చనిపోయాడు. అయినా అలాగే చదువును కొనసాగిస్తూ ప్రస్తుతం ప్రభుత్వ డైట్ ఇన్‌స్టిట్యూట్‌లో 'డి.ఇ.డి.' రెండవ సంవత్సరం చదువుతున్నాడు.

ఒకరోజు సంపత్ తన కళాశాలనుండి ఇంటికి రైలులో ప్రయాణం చేస్తుతన్నపుడు తన పాత మిత్రుడు ఒకతను కలిశాడు. అతను తన బ్యాగ్‌ను పైన పెట్టి ఇతనితో సంభాషణల్లో మునిగిపోయాడు. కొంత సమయం తర్వాత అతను దిగవలసిన స్టేషన్ సమీపిస్తుండటంతో బ్యాగ్ తీసుకుందామని చూస్తే అది అక్కడ లేదు. ఎవరు తీసుకువెళ్ళారోనని దాదాపు రైలు మొత్తం వెతకడం జరిగింది. అయినా బ్యాగ్ దొరకలేదు. ఆ బ్యాగ్‌లో తన మిత్రుని సర్టిఫికెట్లతో పాటు విలువైన ల్యాప్‌టాప్ కూడా ఉండటంతో ఇద్దరూ ఎంతో బాధపడ్డారు.

ఆరోజు రాత్రి వారికి నిద్రపట్టలేదు. అప్పుడు మెదిలింది సంపత్ మదిలో ఆలోచన ఈరోజు తన కళ్ళెదురుగానే తన మిత్రుని బ్యాగ్ పోయింది. బ్యాగ్‌లోని ఖరీదైన ల్యాప్‌టాప్, దానికన్నా విలువైన సర్టిఫికెట్లు పోయాయి. తన మిత్రుడికి కలిగిన బాధ మరొకరికి కలుగకుండా దీనికేదైనా పరిష్కారం కనుగొనాలని సంపత్ నిర్ణయించుకున్నాడు. తాను ఇంతకుముందే పాఠశాల విద్యాభ్యాసంలో పవన విద్యుత్, జల విద్యుత్, అలారం ట్యాంక్ లాంటి వాటిపై కొన్ని ప్రయోగాలు చేసేశాడు. ఆ పరిజ్ఞానంతో ఏదైనా చేయాలని సంకల్పించుకున్నాడు.

ఈ సమస్యకు పరిష్కారం కొరకు తన మిత్రులను ఎంతోమందిని సంప్రదించాడు. తన ఆలోచనంతా బ్యాగ్‌ను ఇతరులు ఎవరైనా తనకు తెలియకుండా తీసినచో వెంటనే బ్యాగు యజమానికి లేది సమీప వ్యక్తులకు తెలిసేలా అలారం మ్రోగాలనేది సంపత్ ఆలోచన.

ఈ పరంపరలో సంపత్‌కు దోమలను చంపే ఎలక్ట్రిక్ బ్యాట్ స్ఫురణకు వచ్చింది. బ్యాగ్ చుట్టూ అలాంటిది ఏర్పాటు చేస్తే ఇతరులు ముట్టుకుంటే షాక్ కట్టేలా చేస్తే బావుంటుంది కదా అని ఆలోచించాడు. ఇదే విషయాన్ని తన మిత్రులతో చర్చించగా, వారు ఇందులో రిస్క్ ఎక్కువగా వుంటుంది, పైగా దీనికి ఎక్కువ ఖర్చు అవుతుంది, ఇతర ప్రయాణీకులు అవసరమై బ్యాగ్‌ను పక్కకు జరపాల్సి వస్తే వారికి కూడా షాక్ కొట్టే అవకాశం వుంది అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చాలా తక్కువ ధరలోనే జరగాలనేది

దేశంలో చాలా తెలివైన వారు పాఠశాల గదుల్లో చివరి బెంచీలో కూర్చువారై ఉండొచ్చు.

సంపత్ ఆలోచన. ఇంకా ఎన్నో రకాల ఆలోచనలతో దాదాపు రెండు నెలలు గడిచిపోయాయి.

అనుకోకుండా ఒకరోజు ఒక చిన్న పాప ఇసుకలో ఆడుకుంటూ కనిపించింది. ఆ పాప చాలా అందంగా ఉంది. ఆ పాప దగ్గరకు పోయి ప్రేమగా చెంపలను నిమిరాడు. ఆ పాప ఏడవటం మొదలు పెట్టింది. అది చూసి వాళ్ళ ఇంట్లో ఉన్న పాప తల్లి వచ్చి, తనపై కోపగించుకుంది. ఈ సన్నివేశాన్ని ఒక్కసారి గుర్తుకు తెచ్చుకున్నాడు సంపత్. ఎక్కడో వున్న పాప తల్లికి తన బిడ్డను ముట్టుకోగానే ఆ పాప ఏడుపు వల్ల ఆమె వచ్చి తనను నిందించింది. అలాగే 'ఎవరైనా బ్యాగ్ ముట్టుకుంటే చాలు ఏదైనా శబ్దం (సౌండ్) వచ్చే ఏర్పాటు చేస్తే అది ఆ బ్యాగుకు సంబంధించిన యజమానికి తెలుస్తుంది కదా అని ఆలోచించి తన మిత్రులతో ఈ విషయాన్ని గురించి చర్చించాడు. మిత్రులంతా చాలా బాగుంది, కానీ దీనికి కూడా సెన్సార్ కావాలి కదా ఆలోచించు, వీలైనంత తక్కువ ఖర్చులో పని జరిగేలా చూడు అన్నారు. సంపత్‌కు సాఫ్ట్‌వేర్ గురించి, సెన్సార్‌లను గురించిన పరిజ్ఞానం ఏమాత్రం లేదు. కానీ, ఎలాగైనా సరే ఈ బ్యాగ్ ఉపకరణం తయారు చెయ్యాలనే పట్టుదలతో ఉన్నాడు. అదీ అతి తక్కువ ఖరీదులో....

పరికరం తయారు చేయాలన్న సంకల్పంతో ఇంట్లోని పనికి రాని వస్తువులు (వాడి పడేసినవి) కొన్నింటితో ప్రయోగం మొదలు పెట్టాడు. ఈ సెక్యూరిటీ బ్యాగ్‌లో ముఖ్యమైనది 'అలారం'. ఇది 6 సెం.మీ. ఎత్తు, 3 సెం.మీ. వెడల్పులో వుంటుంది. దాన్ని బ్యాగ్‌లో అమర్చితే అదే సెక్యూరిటీగా పనిచేస్తుంది. అని ఆలోచించి మొత్తానికి ఒక పరికరాన్ని తయారు చేశాడు.

బ్యాగ్ పనిచేసే విధానం :

బ్యాగ్‌కు అలారం అమర్చిన తర్వాత దాన్ని పని చేయించడానికి ఒక స్విచ్ ఏర్పాటు చేశాడు. ఆ స్విచ్ యజమానికి మాత్రమే తెలిసి వుండేచోట వుంటుంది. ఆ స్విచ్‌ను ఆన్ చేసి, బస్టాండులో కాని, రైల్వే స్టేషన్‌లో కాని, రైలులో కాని, బస్సులో కాని ఎక్కడైనా సరే బ్యాగ్ పెట్టి తాను ఆ పరిసరాల్లోనే వున్నప్పుడు తన బ్యాగ్‌ను ఎవరైనా కదిలించినా, వెంటనే ఆ బ్యాగ్‌లోని అలారం మ్రోగుతుంది. వెంటనే బ్యాగు యజమాని, బ్యాగు వైపుకు చూస్తే ఆ



బ్యాగును కదిలించింది, దొంగనా కాదా అన్న విషయం వెంటనే తెలిసి పోతుంది. అదే బ్యాగ్‌ను యజమానికి తీసుకు వెళ్ళాలనుకుంటే 'స్విచ్'ను ఆఫ్ చేసి తీసుకు వెళితే సరిపోతుంది.

ఈ బ్యాగ్‌ను ముందుకు, వెనకకు, ప్రక్కకు.... ఇలా ఎటువైపు జరిపినా బ్యాగులోని అలారం మ్రోగదు. ఎందుకంటే తోటి ప్రయాణీకులు అవసరమనుకుంటే బ్యాగును ప్రక్కకు తోస్తారు. కానీ దొంగయితే మాత్రం బ్యాగును పైకి లేపి తీసుకు వెళతాడు. అలా బ్యాగును పైకి లేపిన వెంటనే బ్యాగులోని అలారం మ్రోగి దొంగను పట్టిస్తుంది.

ఈ బ్యాగు ఆలోచన, నమోనా బ్యాగ్ సిద్ధంగా ఉంచాడు ఇన్నోవేటర్ సంపత్. ఎవరైనా వ్యాపారవేత్త లభిస్తే ఈ పరికరాన్ని తయారు చేసి మార్కెట్‌లో విడుదల చేయటానికి సిద్ధంగా వున్నాడు. సంపత్ ఈ పరికరాన్ని ఇంకా ఉపయోగకరంగా తయారు చేయటానికి కూడా ప్రయత్నం చేస్తున్నాడు.

సంపత్ తయారు చేసిన ఈ ఇన్నోవేషన్‌కు 'పల్లెసృజన' సంపూర్ణ సహకారం అందిస్తోంది. పేటెంట్‌కై ప్రయత్నిస్తోంది. ఇకపై బ్యాగ్ దొంగతనాలకు అడ్డుకట్ట వేసే అవకాశం కల్పించిన సంపత్ ఎంతో అభినందనీయుడు. వ్యాపారవేత్తలు ప్రజలకు అవసరమైన ఈ వినూత్న పరికరాన్ని వారికి అందించటానికి ముందుకు వస్తారని 'పల్లెసృజన' ఆశిస్తోంది.

**ఉత్సాహవంతులైన వ్యాపారవేత్తలు 'పల్లెసృజన'ను కానీ, ఇన్నోవేటర్ సంపత్‌ను కానీ సంప్రదించగలరు. ఫోన్ నెంబర్: 95054 97328**

నీవు నీ భవిష్యత్తుని మార్చుకోలేవు. కానీ నీ అలవాట్లను మార్చుకోగలవు. మారిన నీ అలవాట్లే నీ భవిష్యత్తుని మారుస్తాయి.

# ఒక భారతీయ సగటు రైతు కథ

- చల్లా కృష్ణారెడ్డి, గుంటూరు జిల్లా.

**ధారావాహికం మొదటి భాగం**

**పల్లెసృజన పల్లెసీమలతో ఎల్లప్పుడూ సంధానమవుతునే వుంది. శోధయాత్రల ద్వారా పల్లె హృదయ తరంగాల చప్పుడును వినటానికి ప్రయత్నిస్తుంది. రైతుల జీవితాల్లో ఎడతెరిపి లేకుండా వస్తున్న ఒడిదుడుకులు, ఆర్థిక వత్తిళ్ళు, స్వల్ప ఆదాయాలు, తట్టుకోలేని నష్టాలను 'పల్లెసృజన' పరికిస్తూనే వుంది. ఈ సందర్భంలో రైతు 'చల్లా కృష్ణారెడ్డి' అంబాపురం, గుంటూరు జిల్లా వాసి 'పల్లెసృజన' కార్యాలయానికి ఒకరోజు విచ్చేశాడు. ఆయన మాకు వివరించిన మూడు గంటల కథను విన్న తరువాత 'పల్లెసృజన' కృష్ణారెడ్డి గారిని 'ఆత్మకథ' వ్రాయమని కోరింది. అందుకు ఆయన మా కోరికను మన్నించి వ్రాసిన ఆయన కథను "ఒక భారతీయ సగటు రైతుకథ"గా పాఠకులకు అందిస్తున్నాం. ఈ కథ ధారావాహికంగా ప్రచురించ బడుతుంది. ఎందరో పాఠకులు తమ జీవితాలను కృష్ణారెడ్డి గారి జీవిత కథలో అద్దంలో చూసుకున్నట్లుగా అనుభవిస్తారని ఆశిస్తూ ఈ కథపై మీ అభిప్రాయలకై వేచి చూస్తున్నాం.**

**- ఎడిటర్.**

1957వ సం. లో ఒక పేద వ్యవసాయ కుటుంబం లో పుట్టాను. పుట్టిన నాలుగేళ్ళకే తల్లిని కోల్పోయిన నేను తండ్రి, ఒక అన్న-వదిన, ఓ అక్కల సంరక్షణలో పెరిగాను. నా ఐదవయేట స్వంత గ్రామమైన గుంటూరు జిల్లాలోని గురజాల మండలం 'పాత అంబాపురం' గ్రామంలోని ప్రభుత్వ ఎలిమెంటరీ పాఠశాలలో 5వ తరగతి వరకు చదివాను. ఆ తర్వాత పై చదువుకు మా ఊరికి 5 కిలోమీటర్ల దూరంలో వున్న గురజాల ఉన్నత పాఠశాల లో 6వ తరగతిలో చేరాను.

నాకు జ్ఞావకం వచ్చినప్పటినుండి ఈ సృష్టి రహస్యాలను తెలుసుకో వాలి అనే తపన బాగా ఉన్నది. చిలిపి యవ్వనంతో వున్న నా పదవ తరగతి చదివే కాలంలో 'పెళ్ళి ఎందుకు చేసుకోవాలి? పెళ్ళి చేసుకోవటానికి పెళ్ళి కుమారునికి కావలసిన అర్హతలేమిటి? పెళ్ళికూతురు కు కావలసిన అర్హతలేమిటి?



కేవలం ఆడా, మగ అయితే సరిపోతుందా లేక ఇంకేవైనా అర్హతలు కావాలా? అనే ఆలో చనలు రేగుతూ ఉండేవి.

అప్పట్లో ఎన్.టి. రామారావు, అక్కినేని నాగేశ్వర రావు గారి సినిమా లు, పౌరాణిక సినిమాలు, మాయలు - మంత్రాలతో శత్రువులను హీరో జయించ టం, దేవతలను సాక్షాత్కరిం చుకోవటం వంటి సినిమాలు నాకు బాగా కుతూహలంగా చూడాలనే కోరిక ఉండేది. నేనూ అలాగే దేవతలను ప్రత్యక్షం చేసుకుని వారి ద్వారా ధనం సంపాదించి, తనవాళ్ళకి, సమాజంలోని మంచివారికి సహాయం చెయ్యాలి అనుకునే వాడ్ని అప్పుడప్పుడు. ఆ రకమైన పుస్తకాల కోసం వెతికి, మంత్రశక్తి, దైవ దర్శిని అనే పుస్తకాలు కొనుక్కొని చదివేవాడిని. ఆ పుస్తకాలలో వ్రాసిన వాటిని అనుసరించి కొంత ప్రయత్నం కూడా చేసేవాడిని.

పేద కుటుంబం

**నేర్చుకోవటం వల్ల సృజనాత్మకత వస్తుంది, సృజనాత్మకత ఆలోచనలకి దారి తీస్తుంది.**
**ఆలోచనలు జ్ఞానాన్నిస్తాయి, జ్ఞానం మిమ్మలను గొప్పవాళ్ళను చేస్తుంది.**

నుండి వచ్చినవాడిని కనుక నాకు అంతగా స్వేచ్ఛ ఉండేది కాదు. అన్నా వదినలు వారితోపాటు నన్నూ ఏదో ఒక పొలం పని చెయ్యమని వత్తిడి చేసేవారు. వారికి కలిగిన పిల్లలు, వాళ్ళతో పాటు నన్ను మా అక్కయ్యను కూడా వారే పెంచవలసి వచ్చింది. అసలే చాలీ చాలని ఆదాయం. కేవలం రైతు కూలీగానే వుండేవారు మా అన్నయ్య, మా నాన్న. మా నాన్నకు అంతగా తెలివి తేటలు లేవు కనుక ఇంటి పెత్తనమంతా మా అన్నయ్య చూసుకునేవాడు. నా పదవ తరగతి పరీక్షల్లో నేను ఉత్తీర్ణుడను కాలేక పోయాను. ఇంగ్లీషులో మార్కులు తక్కువ రావటంతో ఆ సబ్జక్టు పోయింది. అక్కడితో నా చదువుకు స్వస్తి చెప్పాల్సి వచ్చింది. ఇక పొలం పనులు చెయ్యటానికే పరిమిత మయ్యాను. నాకీ స్వేచ్ఛాయుత భావాలు ఎక్కువగా ఉండటం వల్ల అన్నా వదినలతో ఏకీభవించలేకపోతూ ఉండే వాడ్ని. తరచూ వారితో గొడవ పడటం లాంటిది కాదుగానీ, వారిపై వ్యతిరేక భావనలు ఎక్కువగా ఉండేవి. వాళ్ళు నన్ను ఆడుకోనివ్వరు, సినిమాలకి వెళ్ళనివ్వరు, అందరి పిల్లల్లా నాకు స్వేచ్ఛ లేదు అనే భావనలు పెల్లుభికేవి.

ఆ క్రమంలో నాలుగైదు సంవత్సరాలు గడిచాయి. అప్పటికి నాకు సుమారుగా 18 సంవత్సరాలు వచ్చుంటాయి. నేను మా అన్న, వదినల మాట వినకుండా ఇష్టమొచ్చినట్లు సినిమాలకి, షికార్లకి పోతున్నాననే కోపంతో నన్ను, మా నాన్నను వేరుగా ఉంచారు. అక్కయ్యకు పెళ్ళిచేసి పంపించేశారు. ఉన్న మూడు ఎకరాల పొలంలో మా అన్నయ్య ఒక ఎకరము, నాకు ఒక ఎకరము, మా నాన్నకు ఒక ఎకరముగా పెద్దలు నిర్ణయించి పంపకాలు చేశారు.

ఇక ఇప్పుడు మా నాన్న వండిపెడుతూ వుంటే నేను వ్యవసాయం చేస్తూ, రైతు కూలీగా జీవనం సాగిస్తూ వ్యవసాయం గురించి కొంత అవగాహన చేసుకోగలిగాను. ఎద్దులతో అరక దున్నటం, ఓ పెద్ద రైతు ఇంట్లో కూలీగా చేరి, ఎద్దులకు మేత వగైరాలు చూసుకోవటం, వారిచ్చే కూలీతో ఇల్లు గడిచిపోతూ వుండేది. అందులో ఇంకా ఏదైనా కొంత మిగిలితే మా అక్కయ్యకు చీరె, సారెలు పెడుతూ వుండటం జరుగుతుండేది.

ఈ తీరికలేని పల్లీల్ల సినిమాలు, షికార్లు, కుర్రాళ్ళతో పిచ్చాపాటి మాట్లాడుకోవటాలు లాంటి చాలా సంతోషాలు తగ్గిపోయాయి. పగలంతా పనిచేసి అలసిపోవటం మూలంగా సాయంత్రం ఇంటికి వచ్చి, స్నానం చేసి అన్నం తినగానే నిద్రవచ్చేది. కానీ ఈ మంత్రశక్తి, దైవదర్శిని అనే పుస్తకాలను మాత్రం వదల్లేదు. వాటినుంచి చిదివిన కొన్ని విషయాలపై ప్రయోగం చేస్తూనే ఉండేవాన్ని. 'దినదినము నేను అన్ని విధాలా అభివృద్ధి పొందుచున్నాను' అనే ఈ యంత్రాన్ని ప్రతిరోజూ రాత్రి కొంతసేపు పద్మాసనంలో కూర్చొని జపించేవాడ్ని. అలా కొంతకాలం చెయ్యగలిగాను. సొంత పొలం రెడెకరాల్లో పైరు వేసుకుంటూ రైతుకూలీగా ఉంటూ జీవనం సాగుతున్న క్రమంలో పెండ్లి చేసుకోవటం జరిగింది.

నిజానికి నేనప్పుడు పెళ్ళి అంటే ఏమీ తెలియని స్థితిలో వున్నాను. అందరూ చేసుకుంటున్నారు, నేనూ పెళ్ళి చేసుకుంటున్నాను.... అదొక్కటే పెండ్లి చేసుకోవటానికి నాదగ్గరున్న అర్హత.

నా భార్య వచ్చిన తర్వాత కుటుంబ భారం పెరిగింది. సమస్యలు ఉత్పన్నమౌతున్నాయి. భార్య నా మాట వినటం లేదు అని.... ఆమె నాకు నచ్చినట్లు ఉండటం లేదు అని... ఆమెకు కావలసినవి తీసుకు రావటానికి పడే అగచాట్లు.... ఇలా గందరగోళంగా తయారైంది జీవనం.

ఏవిధంగానైనా సంపాదన పెరగాలి. ఏం చేస్తే సంపాదన పెరుగుతుంది? ఈ ఆలోచన మొదలైంది. రైతుకూలీ కంటే, ఊళ్ళో ముఠా పనికి పోతే అందులో డబ్బులు ఎక్కువగా వస్తున్నాయని తెలుసుకుని ఒక సంవత్సరం పాటు ముఠాపనికి పోయాను. అందులో కొంత ఎక్కువగా డబ్బులు వచ్చినప్పటికీ ఆ పని వేళప్రకారం జరగదు. రాత్రీ, పగలు... ఎప్పుడు పనివుంటే అప్పుడు పనికి వెళ్ళవలసి వచ్చేది.

అలాంటప్పుడు నేను సమయానికి మంత్రం పఠించటానికి వీలుండేది కాదు. భార్యతో కలిసి ఉండేదానికి కూడా సమయం కుదిరేది కాదు. కొంత విసుగ్గా వున్నా తప్పనిసరి పరిస్థితి గనుక అలాగే ఒక సంవత్సరం కొనసాగించాను.

**(సశేషం)**

**మీ కలలను సాకారం చేసుకోవాలంటే మీరు ముందు కలలు కనాలి.**

# మా స్ఫూర్తి ప్రదాతకు అశ్రు నివాళి



## కీ.శే. డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం

**1931-2015**

డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారు ఇక లేరు అన్నవార్త మమ్మల్ని దుఃఖసాగరంలోకి నెట్టింది. మనసుల్లో బాధ చీకటిలా కమ్ముకుంది. ఆయన గ్రామీణ స్థాయి ఇన్నోవేటర్లను ఎంతో ప్రోత్సహించేవారు. పిల్లల సృజనాత్మకతపై ఆయనకి చాలా నమ్మకం. గత పదిహేను సంవత్సరాలుగా డా. కలాంగారు భారతదేశంలోని గ్రామీణ ఇన్నోవేషన్ల ఉద్యమాన్ని ముందుండి నడిపించారు. హనీబీ నెట్‌వర్క్‌కు ఆయన సహాయం అనితర సాధ్యం. ఆయన ఇక లేరనే వార్త నమ్మశక్యంగా లేదు.

భౌతికంగా ఆయన మనమధ్య లేకపోయినా ఆయన మన మనసుల్లో చిరస్థాయిగా ఉండిపోతారు. మన ఇన్నోవేటర్లు చాలామంది ఆయనను వ్యక్తిగతంగా కలిసినవారున్నారు. ఆయన గ్రామీణ స్థాయి ఇన్నోవేటర్లతో అయినా, పిల్లలతోఅయినా లేదా ప్రపంచంలోని పెద్ద రాజకీయవేత్తలతోనైనా సమానంగా, హాయిగా మెలగ గలిగేవారు. అదీ ఆయన గొప్పతనం.

పిల్లలలో గ్రామీణ స్థాయి సృజనాత్మకతలను వెలికి తీయడంలో ఆయన చూపించిన మార్గంలో మనమింకా నిష్ఠతో, నిబద్ధతతో, ఉత్సాహంతో పని చేసి దేశాన్ని ఆయన కోరుకున్న విధంగా తీర్చిదిద్దడంలో భాగస్వాములం కావాలి. మనసా వాచా కర్మణా మనం డా. కలాం గారి అనుయాయులం అని రుజువు చేసుకుందాం. మనమంతా ద్విగుణీకృత ఉత్సాహంతో ఆయన సూచించిన మార్గంలో పనిచేస్తేనే ఆయన ఆత్మకు శాంతి చేకూర్చిన వారమవుతాం.

డా. కలాం గారూ మీరు చెప్పిన మార్గంలో తప్పకుండా నడుస్తాం.

మీ ఆత్మకు శాంతి చేకూరు గాక.

**- పల్లెసృజన**



## కలాం గారు మనమధ్య లేకపోయినా ఆయన రూపం నా కళ్ళముందు మెదులుతునే వుంటుంది

2007 సెప్టెంబర్ లో ఐఐఎం అహమ్మదాబాద్‌లో జరిగిన ఇన్నోవేషన్ ఇగ్నైట్‌కు నేను ఎన్.ఐ.ఎఫ్. పిలుపు మేరకు 'పల్లెసృజన' ద్వారా నేను వెళ్ళాను. ఆ కార్యక్రమానికి మాజీ రాష్ట్రపతి డా. ఎ.పి.జె. అబ్దుల్ కలాం గారు వస్తున్నారని విని ఎంతో సంతోషంగా ప్రయాణం చేసాను. నేను ఇంతదూరం ఒంటరిగా ప్రయాణం చేయడం అదే మొదటిసారి. బ్రిగేడియర్ గణేశం గారు నాకు ధైర్యం చెప్పి, నీవు కలాం గారిని కలుస్తున్నావయ్యా ధైర్యంగా వెళ్ళు అని చెప్పారు. ఆ ఒక్క మాటని నా మనసులో నింపుకుని ఆనందంతో వెళ్ళాను. ఒక చిన్న చేనేత కార్మికుడినైన నాకు ఒక గొప్ప మహానుభావున్ని చూడబోవటం కన్నా మించిన ఆనందం ఏముంటుంది. ఆ సంతోషం, ఉత్సాహంతో నిద్రలేకుండా అహమ్మదాబాద్ చేరుకున్నాను. కలాం గారిని ఎప్పుడు కలుస్తానా అని ఉత్సుకతతో వున్నాను. ప్రదర్శన శాలలో నా ఇన్నోవేషన్ ఆసు మిషన్‌ను బిగించాను. కలాం గారు ప్రదర్శన తిలకించడానికి వచ్చారు. ప్రదర్శనలోని అన్ని ఇన్నోవేషన్లను వరుసగా చూసుకుంటూ నావద్దకు వచ్చారు. నాకు హిందీ రాదు కాబట్టి ప్రొఫెసర్ అనిల్ గుప్త గారు నా యంత్రాన్ని గురించి కలాం గారికి వివరించారు. అది విన్న తరువాత నన్ను దగ్గరకు తీసుకుని ""వెరీ గుడ్" అని వెన్ను తట్టారు. ఆ తర్వాత నన్ను అనిల్ గుప్త గారు ఒక హాల్ లోకి పిలిపించారు. అక్కడికి వెళ్ళి నేను నిలబడే వుండగా కలాం సార్ దగ్గరకు పిలిచి కూర్చోమన్నారు. నేను లేదు సార్ నిలబడే ఉంటాను అన్నాను. అందరూ బలవంత పెట్టగా కూర్చున్నాను. కలాం సార్ ఆటోగ్రాఫ్ ఇస్తే చాలు ధన్యం అనుకునే వాళ్ళుంటారు. అలాంటిది కలాం సార్ ప్రక్కన కూర్చున్నాను, అదీ కలాం గారు పిలిచి మరీ కూర్చోమన్నారు. ఇంతకన్నా నా జీవితంలో మధుర క్షణాలు ఏముంటాయి. కలాం గారు నా గ్రామ వివరాలు తెలుసుకుని ఏం చదివావు అన్నారు. నేను 10వ తరగతి అనగానే ఓ వెనకబడిన ప్రాంతం, ఫ్లోరిన్ ప్రాంతం నుంచి వచ్చి చదువు లేకున్నా గొప్ప ఇన్నోవేషన్ చేశావు. చేనేత కుటుంబాలు చాలా బీదవారు. వారికి ఇది చాలా ఉపయోగ పడుతుంది. దేశానికి ఉపయోగపడే ఇలాంటి ఇన్నోవేషన్‌లు ఇంకా ఎన్నో చేయాలి అని నన్ను ప్రోత్సహించారు.

టీ తాగుతూ దాదాపు పావుగంటసేపు నేను ఆయనతో గడపటం నా జీవితంలో మరువరాని ఘట్టం. నా జన్మ సార్ధకమైంది. అలాంటి కలాం గారు చనిపోవటం జీర్ణించుకోలేక పోతున్నాను. ఆయన భౌతికంగా మనకు దూరమైనా నైతికంగా ఆయనెప్పుడూ మనతోనే వుంటారు. ఆయన రూపం నా కండ్లముందు ఎప్పుడూ మెదులుతునే వుంటుంది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని మనసారా కోరుకుంటున్నాను.

**- చింతకింది మల్లేశం,** ఇన్నోవేటర్.





## కలాం గారు నాతో చేయి కలిపి అభినందించారు

2013వ సంవత్సరంలో జాతీయ స్థాయి ద్వైవార్షిక పునాది స్థాయి ఇన్నోవేషన్ల పురస్కారానికి బొమ్మగాని మల్లేశ్ తయారు చేసిన లైట్లు, ఫ్యాను పనిచేసేందుకు రిమోట్‌ను సిఫారసు చేయటం జరిగింది. ఆ పోటీల్లో అతనికి ఆ వర్గంలో బహుమతి ప్రకటించటం జరిగింది. ఆ సందర్భంగా ఢిల్లీలోని రాష్ట్రపతి భవనంలో ఏర్పాటు చేసిన ఇన్నోవేషన్ల ప్రదర్శనలో అందరితో పాటు మల్లేశ్ రిమోట్‌ను కూడా ప్రదర్శించడం జరిగింది. అబ్దుల్ కలాం గారు ద్రర్శనలోని వస్తువులను చూస్తూ మల్లేశం దగ్గరకు వచ్చి 'ఇది ఏమిటి' అని అడుగగా మల్లేశం ప్రక్కనే వున్న అనిల్ గుప్తా గారు రిమోట్ గురించి, ఆ ఇన్నోవేషన్ చేయటానికి పురిగొల్పిన మా తల్లి పరిస్థితిని గురించి వివరించారు. అప్పుడాయన నాతో కరచాలనం చేసి "నీలాంటి యువకులు నలుగురికీ పనికి వచ్చే ఎంత చిన్న వస్తువైనా సరే తయారు చేస్తే మీకే కాదు, సమాజానికి, దేశానికి కూడా మేలు జరుగుతుంది" అన్నారు. ఆ క్షణంలో నా ఆనందం వర్ణనాతీతం. ఎక్కడో మారుమూల పల్లెటూర్లో పుట్టిన తనకి భారత రాష్ట్రపతి గారి ఇంట్లో అబ్దుల్ కలాం గారిని కలిసే మహద్భాగ్యాన్ని కలిగించింది 'పల్లెసృజన'. ఆయన ఎంత పెద్దవారైనా, ఎంత గొప్ప శాస్త్రవేత్త అయినా నాలాంటి చిన్న మనిషితో కూడా నవ్వుతూ చేతులు కలిపి మాట్లాడటం నిజంగా నా అదృష్టం, ఆయన గొప్పతనం.

ఇప్పుడాయన మనమధ్య లేకపోయినా ఆయన ఇచ్చిన స్ఫూర్తి, నాలాంటి వారికి ఆయన ఇచ్చిన ప్రోత్సాహం జీవితంలో మరచిపోలేని సంఘటన. అబ్దుల్ కలాం గారి స్ఫూర్తితో ఇంకా ఎన్నో ఇన్నోవేషన్లు రావాలని, ఆయన చూపిన మార్గంలోనే యువత నడవాలని కోరుకుంటున్నాను. ఇప్పుడాయన మనమధ్య భౌతికంగా మాత్రమే లేరు. స్ఫూర్తి రూపంలో ఎప్పుడూ మనందరి మనసుల్లో జీవించే ఉంటారు. ఇంత గొప్ప వ్యక్తిని కోల్పోవడం భారతావనికి తప్పకుండా తీరని లోటే అన్నది నా విశ్వాసం. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, ఆయన మళ్ళీ భారతదేశంలోనే జన్మించి ముందు తరాలకు స్ఫూర్తిని కలిగించాలని మనసారా భగవంతున్ని కోరుకుంటున్నాను.

**- బొమ్మగాని మల్లేశం,** ఇన్నోవేటర్.



# 8వ జాతీయ ద్వైవార్షిక పోటీలు
# బహుమతి పొందిన ఇన్నోవేషన్లు - ఇన్నోవేటర్ల వివరాలు






ఎన్.ఐ.ఎఫ్. ఇండియా ఛైర్ పర్సన్, గ్లోబల్ రీసర్చ్ అలయెన్స్ అధ్యక్షులు డా. ఆర్.ఎ. మషేల్కర్ గారి మాటల్లో "ఈ 8వ జాతీయ స్థాయి ద్వైవార్షిక పునాది స్థాయిలో ఉత్తమమైన ఇన్నోవేటర్ల మరియు సాంప్రదాయ జ్ఞానకర్తలను మరోసారి గుర్తించి, సన్మానించే అవకాశం వచ్చింది. ఇండియన్ కౌన్సిల్ ఫర్ మెడికల్ రీసర్చ్ వారు ఎన్.ఐ.ఎఫ్.తో ఈ సాంప్రదాయ జ్ఞాపన పద్ధతులను ధృవీకరించే ఒప్పందం చేసుకున్నారని చెప్పడానికి సంతోషంగా వుంది. ఇప్పటివరకు ఎన్.ఐ.ఎఫ్. భారతదేశంలో అనేక చిన్నపిల్లల ఆలోచనలను, పెద్దల ఇన్నోవేషన్ల పేటెంట్లకై దరఖాస్తు చేసింది. అదేవిధంగా అమెరికాలో 27, పి.సి.టి. అప్లికేషన్లు, మరో 27 వృక్ష రక్షణకి సంబంధించిన దరఖాస్తులతో పాటు అనేక డిజైను, ట్రేడు మార్కులకై దాదాపు 700 దరఖాస్తులు నమోదు చేయబడ్డాయి. ఇదంతా స్వచ్ఛందంగా సహాయం చేయటానికి వచ్చిన మేథో సంపత్తి లాయర్ల సహకారంతో సాధ్యమైంది. వారందరికీ కృతజ్ఞతలు. ఎన్నో వేలమంది వాలంటీర్లు, 'హనీబీ నెట్‌వర్క్' కొరకు గ్రామ గ్రామాలకు తిరిగి ఆ స్థాయి ఇన్నోవేషన్లను, సాంప్రదాయ జ్ఞాన పద్ధతులను వెలికి తీయటానికి చేసిన, చేస్తున్న సేవ మరువలేనిది. ఈ సందర్భంలో ఎన్.ఐ.ఎఫ్. కార్యకర్తలకి,

**కలలు అనేవి నిద్రలో వచ్చేవి కాదు. కలలు అనేవి మీకు నిద్ర లేకుండా చేసేవి.**

ఉద్యోగులకి ఈ పోటీల్లో బహుమతి పొందిన వారికి నా శుభాకాంక్షలు".

ఎన్.ఐ.ఎఫ్. ఇండియా ఎగ్జిక్యూటివ్ వైస్–ఛైర్ పర్సన్, ఐఐఎం అహమ్మదాబాద్ ప్రొఫెసర్ కె. అనిల్ గుప్త గారు ప్రతిస్పందిస్తూ "హనీబీ నెట్‌వర్క్‌ను స్థాపించి 25 సంవత్సరాలైంది. గ్రామ స్థాయి లోని ఇన్నోవేషన్లను, సాంప్రదాయ జ్ఞానాన్ని వెతికి, వాటికి గుర్తింపు, ప్రాచుర్యం కల్పించాలనే ఉద్దేశ్యం తో ప్రారంభించిన ఈ ఉద్యమం ఎంతోమంది స్వచ్ఛంద కార్యకర్తల సౌజన్యంతో నిరాఘాటంగా ముందుకు నడుస్తోంది. దానికి నిదర్శనం ఎన్.ఐ.ఎఫ్. వద్ద ఇప్పుడు దాదాపు రెండు లక్షలకు పైగా ఇన్నోవేషన్లు క్రోడీకరించబడి వున్నాయి!. ఈసారి ఈ 8వ జాతీయ ద్వైవార్షిక పోటీలకి 35వేలకి పైగా ఎంట్రీలు వచ్చాయంటే మనమంతా ఎంతో ఆనందించాల్సిన విషయం. భారత రాష్ట్రపతిగారి భవనంలో 2015 మార్చి 7 నుండి 13వ తేదీ వరకు జరిగిన 'ఇన్నోవేషన్ల పండుగ'లో ఈ బహుమతులు రాష్ట్రపతి ద్వారా ఇవ్వబడ్డాయి. ముందుగా ఈ పోటీల్లో పాల్గొన్న అందరికీ, ప్రత్యేకించి బహుమతులు పొందిన వారికి నా శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.



ఎన్.ఐ.ఎఫ్. డైరెక్టర్ మరియు చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ విపిన్ కుమార్ స్పందిస్తూ "ఎన్.ఐ.ఎఫ్. గత పదిహేను సంవత్సరాల నుండి చాలా శ్రమించి పని చేసి రెండు లక్షల పైచిలుకు ఇన్నోవేషన్లు, సాంప్రదాయ జ్ఞాన పద్ధతులను గ్రంథస్తం చేసింది. 700 పైచిలుకు పేటెంట్లకై దరఖాస్తు చేసింది. దేశంలోని చిన్న, మధ్య తరహా కంపెనీలకు 85 ఇన్నోవేషన్ల లైసెన్సులను మంజూరు చేసింది. వెయ్యికి పైగా ఇన్నోవేషన్లను ధృవీకరించడానికి, మెరుగు పర్చడానికి సహాయం చేసింది. 192 ఇన్నోవేషన్ల అభివృద్ధికి ఆర్థిక సహాయం చేసింది..... ఇదంతా చిన్న విషయమేమీ కాదు. ఈ క్రమంలో ఎన్.ఐ.ఎఫ్.కి అనేక పరిశోధనా సంస్థలు, విశ్వవిద్యాలయాలు, వైస్ ఛాన్సలర్లు ఇంకా ఎంతోమంది సహాయం చేశారు. వారందరికీ ధన్యవాదాలు. ముఖ్యంగా గ్రామీణ స్థాయిలోనుండి ఈ ఇన్నోవేషన్లను, సాంప్రదాయ జ్ఞానాన్ని వెలికి తీయటానికి దేశవ్యాప్తంగా స్వచ్ఛందంగా పనిచేస్తున్న అనేక వేలమంది కార్యకర్తలకు ప్రత్యేకించి అభినందనలు. ఈ పోటీలలో పాల్గొని బహుమతి పొందిన వారికి శుభాభివందనలు. ముఖ్యంగా ఈ బృహత్కర కార్యక్రమంలో ఆచార్య అనిల్ గుప్తా, డా. మషేల్కర్ గార్లు మేమున్నాము మీరు ముందుకు వెళ్ళండి అని వెన్నుతట్టి ప్రోత్సహిస్తున్నందుకు సర్వదా రుణపడి వుంటాము.



ఈ పోటీలలో బహుమతి పొందిన ఇన్నోవేషన్లు, ఇన్నోవేటర్ల వివరాలను మీకందిస్తున్నాము......

**జీవిత సాఫల్యతా పురస్కారం పొందిన 'అబ్దుల్ ఖాదర్ నడకట్టిన్', ధర్వాడ, కర్నాటక :**



కర్నాటకకు చెందిన 62 సంవత్సరాల అబ్దుల్ ఖాదర్ ఒక ఇన్నోవేటర్ మాత్రమే కాదు, ఆయన సామాజిక కార్యకర్త, ప్రకృతి ప్రేమికుడు, పర్యావరణ రక్షకుడు. ఇతను వ్యవసాయానికి సంబంధించి తక్కువ ఖర్చుతో, పర్యావరణ పరిరక్షణ, సమాజం మెచ్చుకునే అనేక పద్ధతులు, పనిముట్లను కనుగొన్నాడు.



జీవితము - కాలము ప్రపంచంలో ఉత్తమమైన గురువులు.
జీవితం కాలాన్ని ఎలా సద్వినియోగం చెయ్యాలో చెప్తుంది. కాలం జీవితంలోని విలువలను నేర్పుతుంది.



ధర్వాడ జిల్లా, నావల్‌గుండ్ తాలూకాలోని అన్నిగేరి గ్రామానికి చెందిన అబ్దుల్ ఖాదర్ తల్లిదండ్రులకు ఏకైక సంతానం. స్వతహాగా చదువుకోవాలని వున్నా, తండ్రి తన వ్యవసాయ పనులలో సహాయం చేయమంటే సరేనన్నాడు.

తండ్రికి సహాయం చేయటానికి, పొద్దున్నే తనను నిద్ర లేపటానికి ఒక 'అలారం' కనుగొన్నాడు. ఇదే అతని మొదటి ఆవిష్కరణ. దీనికి "నీటి అలారం" అని పేరు పెట్టాడు. ఒక గడియారంలో కీ ఇచ్చే మీటకు ఒక దారాన్ని చుట్టాడు. ఆ దారపు మరో చివరను ఒక నీటి సీసాకు కట్టి పెట్టాడు. సమయం కాగానే గడియారం మీట వెనక్కి తిరుగుతుంటే దానికి చుట్టిన దారం విచ్చుకోవటం వల్ల నీటి సీసా ఒరిగి అందులోని నీరు ఇతని మొహంపై పడి నిద్ర లేపుతుంది!

తండ్రినుంచి సంక్రమించిన 60 ఎకరాల పొలంలో నీటియెద్దడి ఉండటం వలన మామూలు వ్యవసాయానికి తోడుగా తోటల పెంపకం కూడా ప్రారంభించి, మామిడి, సపోట, రేగిలతో పాటు మిర్చిని అంతర పంటగా వేసి, నీటియెద్దడిని తట్టుకోగలిగాడు. ముందు కొన్ని చింత చెట్లు వేసి, ఫలితం బావుండటంతో మరికొన్ని చింతచెట్లను వేసి, పెద్ద చింతపండు వ్యాపారి అయిపోయాడు (11 ఎకరాల్లో 1800 చెట్లు).

నీటియెద్దడి తట్టుకోవడానికి 11 బోరు బావులు త్రవ్వించగా కేవలం రెండింటిలో మాత్రమే నీరు పడింది. ఇలా కాదని వాన నీటిని సేకరించటానికి ఆరు నీటి కుంటలు (ఫాం పాండ్స్) ఏర్పాటు చేసుకుని తన సమస్యను అధిగమించాడు. చింతపండును నిలువ చేయటానికి భూమి లోపల పాతరలు ఏర్పాటు చేసి వాటిలో చింతపండును నిలువ చేసి ఎక్కువ కాలం నాణ్యత కోల్పోకుండా కాపాడుకుని ఎక్కువ లాభాలను ఆర్జించ సాగాడు. తన పొలంలోని పంటలను నేరుగా అమ్మకుండా ఊరగాయలు, పచ్చళ్లు, జాములు తయారు చేసి, దూర ప్రాంతమైన హైదరాబాద్‌లో కూడా అమ్మి ఎక్కువ లాభాలను ఆర్జిస్తుంటాడు. ఊరగాయలు, జాములు చేయటానికి పళ్ళను, కాయలను ముక్కలు చేయటానికి మనుషులను వాడితే ఎక్కువ కూలీ అవుతుందని వాటిని తరగి, ముక్కలు చేయటానికి ప్రత్యేకమైన యంత్రాలను తానే తయారు చేసుకున్నాడు. చింతకాయలనుండి గింజలను వేరు చేయటానికి ప్రత్యేకమైన యంత్రాన్ని కూడా తానే కనుగొన్నాడు. చింతపండుపై ఇంత ఆలోచిస్తున్న ఇతన్ని ఊళ్ళో 'చింతపండు పిచ్చోడు' అని పిలిచేవారట.

రైతులు సులభంగా పొలం దున్నుకోవటానికి, ఎద్దులు లాగటానికి వీలుగా కొత్తరకం నాగలిని కూడా కనుగొన్నాడు. ఈ నాగలిని ట్రాక్టరుకు కూడా అమర్చుకోవచ్చు. పొలంలో విత్తనాలు వేయటానికి, ఎరువులు చల్లటానికి ప్రత్యేకమైన డ్రమ్ పరికరం కనుగొన్నాడు. నాగళ్ళను పదును పెట్టడానికి ప్రత్యేకమైన పరికరం ఒకదానిని కూడా తయారు చేశాడు. కేవలం 5



**అపజయం అనే రోగాన్ని చంపే ఉత్తమమైన ఔషధం నమ్మకం మరియు శ్రమించి పని చేయటం.**

కిలోల కట్టెలతో 20 మంది స్నానం చేయటానికి వేడినీళ్ళను కాచే బాయిలర్‌ను కనుగొన్నాడు. దీనిలోని నీళ్ళు 24 గంటల పాటు వేడిగానే వుంటాయి. చెఱకు నాటడానికి మహారాష్ట్ర వ్యయవసాయదారుల కోరిక మేరకు ఒక ప్రత్యేకమైన పరికరాన్ని కేవలం 6 మాసాల్లో కనుగొని తయారు చేసి ఇచ్చాడు. ట్రాక్టరు టైర్లు త్వరగా అరిగిపోకుండా వుండేందుకు వాటి టైర్లకు ఇరువైపులా ఇనుప చక్రాలను ఏర్పాటు చేయటంతో ట్రాక్టర్ టైర్ల అరుగుదల తగ్గడమే కాకుండా తక్కువ ఇంధనంతో ఎక్కువ పనిని చేస్తాయి.

రైతుల కొరకు తాను ఎన్నో పరికరాలను రూపొందించి, కొన్నింటిని ఉచితంగా రైతులకు ఇవ్వటం మరికొన్ని తాము స్థాపించిన విశ్వశాంతి అగ్రికల్చరల్ రీసర్చ్ సెంటర్ ద్వారా ప్రభుత్వ సహాయంతో సబ్సిడీకి అమ్మినా తాను మాత్రం ధనవంతుడు కాలేకపోయాడు. తనకి డబ్బుకన్నా తోటి రైతుల ఆనందమే ముఖ్యమనుకుని సంతోష పడే వ్యక్తి అబ్దుల్ ఖాదర్. ఇప్పుడు అతని వ్యవహారాలు కొడుకులు కోడళ్ళు చూస్తూవుంటే తాను మాత్రం రైతులకి కొత్త పరికరాలను కనుగొంటూ తన కాలాన్ని పర్యావరణ రక్షణకి, సామాజిక సేవకి వెచ్చిస్తూ, ఏ పొలంలో ఏ పంట వేయాలనే రైతు సందేహాలకు సలహాలిస్తూ కాలం గడుపుతున్నాడు.

**ఇన్నోవేషన్లను ప్రోత్సహించినందుకు మరణానంతర పురస్కారం కీ.శే. శ్రీ చంద్రకాంత్ వి. పాఠక్, పూణే, మహారాష్ట్ర :**



మహారాష్ట్ర లోని సతారా జిల్లాకు చెందిన 'చంద్రకాంత్' వరుసగా ఇన్నోవేషన్లను చేయటమే కాక, ఎందరో ఇన్నోవేటర్లక సహాయం చేసి, సమాజ సేవ కూడా చేస్తూ వుంటాడు. చిన్నప్పటి నుంచి వస్తువులను నిశితంగా పరిశీలించే గుణం ఉండటం వలన సతారాలో పాఠశాల చదువును కాదనుకుని మహారాష్ట్ర, గుజరాత్ లలోని అనేక సంస్థల్లో ఇంజనీరింగ్ పరికరాల అధ్యయనం ప్రాంభించి పూణేలో స్థిరపడ్డాడు.



సైకిల్ స్ప్రేయర్

పొలం పనులలో ఎద్దులకు హాని జరగకుండా అవి సులువుగా పని చేయటం కోసం అనేక పరికరాలు, పద్ధతులను కనుగొన్నాడు. ముఖ్యంగా ఎద్దుల బండికి "ఫ్లాట్ బెల్ట్ బ్రేకింగ్ సిస్టం" పేరుతో బండ్లు సులభంగా ఆగిపోవటానికి, సాఫీగా నడవటానికి కూడా పనికి వచ్చే పద్ధతి కనుగొన్నాడు. ఇతను తయారు చేసిన 'వనరాయ్ సైకిల్ పంపు' నీరు తోడటానికి, మంటలు ఆర్పటానికి, ఇల్లు కట్టేటపుడు సిమెంటు క్యూరింగ్‌కు, లేదా కేవలం వ్యాయామం కొరకు ఇలా అనేక రకాలుగా పనికి వస్తుంది.

అలాగే ఇతను సైకిల్ స్ప్రే పంపు, బిందుసేద్య పద్ధతి, వెజిటబుల్ గ్రైండర్, స్ప్రింక్లర్, పిండిమర లాంటి ఎన్నో పనికివచ్చే పరికరాలను కనుగొన్నాడు.

ఈయన గుజరాత్‌లో ఉండగా పేదవారు గొప్పవారు కాలేక పోవటానికి కారణం వారివద్ద తగ్గ



బ్రేకు వేసే ఎద్దుల బండి

**నీవు క్రితంసారి చేసిన తప్పే నీకు మంచి పాఠం నేర్పుతుంది.**


'వనరాయ్' సైకిల్ పంపు

సాంకేతిక నైపుణ్యం లేకపోవటమే అని గుర్తించాడు. దానికై పూణే వచ్చిన తర్వాత 1964లో 'మాడరన్ టెక్నికల్ సెంటర్' అనే స్వచ్ఛంద సంస్థను స్థాపించి 7వ తరగతి పాసై, పై చదువులు చదివే ఆర్థిక స్థోమత లేని పిల్లలకి సాంకేతిక విద్యను అందజేసే కార్యక్రమం చేపట్టాడు. ఇక్కడ చదివిన విద్యార్థులు కిర్లోస్కర్, టెల్కో లాంటి పెద్ద సంస్థల్లో కూడా పని చేస్తున్నారు. తరువాత ఈ సంస్థలో వికలాంగులకి, చెవిటి వారికి కూడా ప్రత్యేక శిక్షణ ఇచ్చే ఏర్పాట్లు చేశాడు. 1970 లో 'నీత'తో వివాహం అయిన తర్వాత భార్య ప్రోత్సాహంతో మహిళలకు కూడా ప్రత్యేక శిక్షణ ఏర్పాటు చేశాడు. ఇతను చనిపోయిన తర్వాత కూడా ఇంజనీర్లయిన కొడుకులు 'మాదార్, కేదార్'లు తన తండ్రి చేపట్టిన కార్యక్రమాలను కొనసాగిస్తూనే వున్నారు. పాత పూణే– ముంబయి రహదారిలో ప్రసిద్ధి చెందిన "సైన్స్ ఎనర్జీ పార్క్" ఈయన ప్రారంభించిందే. ఆ స్ఫూర్తితోనే ఆయన కుమారులు మహారాష్ట్రలో అదనంగా ఇటువంటి ఏడు పార్కులను




ప్రారంభించారు. కొత్త కొత్త ఆలోచనలు వున్నవారు ఎవరైనా సరే ఈ కేంద్రాలలో స్వంతంగా పరిశోధనలు కొనసాగించి తమ ఆలోచనలకు ఒక రూపం ఇచ్చుకునే అవకాశం వుంటుంది. ఇలా ఎన్నో వేలమంది ఇన్నోవేటర్లకి స్ఫూర్తిగా నిలిచి ప్రోత్సాహాన్ని అందించారు చంద్రకాంత్. ఆయన "సాకాల్ రిలీఫ్ ఫండ్"ను ప్రారంభించి దేశంలోని అనేకమంది పేదలకు, అవసరమున్న వారికి కనీస వసతులు కల్పించటంలో దోహదపడ్డారు.

ఈయన అమర్చిన 'ఎద్దుల బండికి బ్రేకు' ఇన్నోవేషన్‌కు ఎన్.ఐ.ఎఫ్. 2002లో జాతీయ పురస్కారంతో సత్కరించింది. మహారాష్ట్ర ప్రభుత్వం 2003 సంవత్సరానికి గాను "సేథీ మిట్టల్ పురస్కారం" భారత రాష్ట్రపతి చేతులమీదుగా ఇప్పించి సత్కరించింది. యునైటెడ్ కింగ్‌డమ్ 2007-08 లో "యాష్‌డెన్" పురస్కారం, 1997లో ఎన్.సి.సి.ఐ. "పార్కే అవార్డు" కూడా ఈయన అందుకున్నారు. చంద్రకాంత్ జీవించి వుంటే ఇంకా ఎన్నో ఇన్నోవేషన్‌లు వచ్చేవని, ఆయన స్ఫూర్తితో ఎంతోమంది గ్రామీణులు వారి సమస్యలకు పరిష్కారాలు కనుగొనాలను ఆశిస్తున్నాం.

**జాతీయ ప్రథమ బహుమతి (ఎనర్జీ) :**

**సౌర శక్తితో పనిచేసే ముగాశిల్కు దారాలు చుట్టే మరియు నేత నేసే యంత్రం – యం. మణిహార్ శర్మ, ఇంపాల్, మణిపూర్ :**

తన 8వ యేటనే తల్లిని కోల్పోయిన మణిహార్ శర్మ పిన్ని సంరక్షణలో పెరిగాడు. మెట్రిక్ చదివిన తర్వాత ఇకపై

**మీ సంతకం ఎప్పుడు మీ ఆటోగ్రాఫ్‌గా మారుతుందో, అప్పుడే మీ జీవితం సార్థకమైనట్లు.**



చదివే స్థోమత లేక స్థానిక వర్క్‌షాప్‌లో మెకానిక్‌గా చేరాడు. అక్కడ పనిచేస్తూనే వృధాగా పడివున్న వస్తువులతో చిన్న చిన్న బొమ్మలు, పరికరాలు తయారు చేసేవాడు. యంత్రాలపై వుండే మక్కువ కొద్దీ వాహనాలు, యంత్రాలను రిపేరు చేయటం నేర్చుకున్నాడు. తెలిసిన వాళ్ళంతా పనికి వచ్చే పనులు కాక "సూర్యుని దగ్గరికి వెళ్ళటానికి ప్రయత్నిస్తున్నావ్" అని ఎగతాళి చేసేవారు. కొంతకాలం ఆటోరిక్షా నడిపాడు. కొంతకాలం ఒక హొటల్ నడిపాడు. కొంతకాలం డాక్టర్ స్నేహితుడి వద్ద కాంపౌండర్‌గా పనిచేశాడు. చివరకి ఎవరు ఏమనుకున్నా నాకిష్టమైన పనే చేస్తానని ఇన్నోవేటర్‌గా స్థిరపడి పోయాడు.

రాత్రింబవళ్ళు కష్టపడి పనిచేసే తత్త్వమున్న ఇతనికి అవసరమైన సామగ్రి దొరకటం కష్టమైంది. వీటిని దూరంగావున్న గౌహతి లేదా కలకత్తాకు వెళ్ళి కొనుక్కోవలసి వచ్చేది. అంత డబ్బూ సమయం ఇతనివద్ద వుండేది కాదు. అందుకని ఆ వస్తువులను తానే తయారు చేసుకునేవాడు. కొత్త వస్తువులను తయారు చేయాలన్న ఈయన తపన ఎంత గొప్పది అంటే అప్పటికి అతని వయస్సు యాభై దాటినా 'సెంట్రల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ప్లాస్టిక్ ఇంజనీరింగ్ & టెక్నాలజీ'లో ఒక మూడు నెలల శిక్షణా కార్యక్రమంలో చేరి భేష్ అనిపించుకుని పాసై వచ్చాడు! ఆ సంస్థ వారు ఇతని





పనికి అబ్బురపడి ఇప్పటికీ తమ పనులను కొన్నింటిని మణిహార్‌కు అప్పజెపుతూ వుంటారు.

ఇంఫాల్ పట్టణంలో ముఖ్యంగా మహిళలు సిల్కు దారం చుట్టటము, నేయటం చేస్తుంటారు. వాళ్ళీపని చేస్తూ ఇంటిపనులు కూడా చేసుకోవటం కష్టంగా ఉండేది. వారికి సహాయకారిగా ఉండటం కోసం సిల్కు దారం చుట్టటానికి ఏదైనా యంత్రం కనిపెట్టాలి అనుకున్నాడు. యంత్రం అంటే ముందుగా కరెంటు కావాలి. మణిపూర్ రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో కరెంటు ఉండేది కాదు. అందుకని సౌర శక్తితో యంత్రాన్ని తయారు చేయాలి అనుకున్నాడు.

యంత్రాలపై తనకున్న పరిజ్ఞానంతో సౌరశక్తితో పనిచేస్తూ సిల్కు దారాన్ని చుట్టి, నేయటానికి కూడా పనికి వచ్చే యంత్రాన్ని కనుగొన్నాడు. ఈ యంత్రం కేవలం 'ముగా రకం' సిల్కునే కాక, మల్బరీ, ఈరి, తస్సర్ సిల్కు దారాలకు కూడా పనిచేస్తుంది. హార్మోనియం పెట్టెకన్నా కొద్దిగా పెద్దగా వుండే ఈ యంత్రం ప్రత్యేకత ఏమిటంటే.... ఇది సౌరశక్తితో పనిచేస్తుంది పైగా ఎక్కడికైనా తీసుకు వెళ్ళటానికి వీలుగా వుంటుంది. డిసి బ్యాటరీని అమర్చడం వల్ల రాత్రుళ్ళు కూడా దీనిపై పని చేసుకోవచ్చు. షాకు కొట్టదు. మిగిలిన పద్ధతులతో పోల్చుకుంటే ఈ యంత్రం ద్వారా తేలికగా, అధిక మొత్తంలో, నాణ్యమైన సిల్కు బట్టలు తయారు చేసుకోవచ్చు. దీనిని వాడటం వలన మహిళలు తమ వృత్తిని కొనసాగిస్తూనే ఇంటి పనులను కూడా సులభంగా చేసుకోగలుగుతున్నారు.

**నేను 'హ్యాండ్‌సమ్'గా వుండే వ్యక్తిని కాదు కానీ, అవసరమున్న 'సమ్' పీపుల్‌కి నా 'హ్యాండ్' ఇవ్వగలను.**

మణిహార్ భార్య ముందు ఏదీ పట్టించుకోకుండా సమయమంతా వృథా చేస్తున్నాడని విసుక్కునేది. ఆమె ఇంటి ఖర్చులు గడవటానికి అగరుబత్తిలకి పుల్లలు కోసేది. ఇది గమనించిన మణిహార్ ఆమె సులభంగా అగరుబత్తుల పుల్లలు కోయటానికి ఒక పరికరాన్ని తయారు చేసి ఇచ్చాడు. దానితో ఆమె మా ఆయన ఎంతో తెలివైన వారు అని నలుగురికీ చెప్పి ఈయన పనిని విమర్శించకుండా ప్రోత్సహించడం ప్రారంభించింది. ఈయనకి ముగ్గురు కూతుర్లు ఒక కుమారుడు. ఒక కూతురుకు అంగవైకల్యం వుంది. ఆమె తన తల్లితో అగరుబత్తులకు పుల్లలు తయారు చేస్తూవుంటే మిగిలిన పిల్లలు టయిలరింగ్, ఎంబ్రాయిడరీ లాంటి పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తూ వుంటారు. ఆర్థికంగా ఇన్ని కష్టాలు వున్నా మణిహార్ తోటివారికి ఏ సహాయం కావాలన్నా, యంత్రాలకి ఏ విడి భాగాలు కావాలన్నా తన డాక్టర్ మిత్రుడి ఆస్పత్రిలోని పరికరాల రిపేరు చేస్తూనే వుంటాడు. ఆయనకు దీనిమీద వచ్చే ఆదాయం నామమాత్రమే. పిచ్చిగా ఏదో పనికిరాని పనులు చేస్తూవుంటాడు అనుకునే చుట్టుప్రక్కల వాళ్ళు ఇతని సహాయంకోసం వచ్చే అధికారులు, సంస్థల ప్రతినిధులు, పురస్కారాలను చూసి ఇప్పుడు మణిహార్ ఎంత గొప్పవాడే అనుకుంటున్నారు.

ఇతను తయారు చేసిన నీటిని పొదుపు చేసే ఆటోమేటిక్ పంపుకి ఎన్.ఐ.ఎఫ్. 2009లో అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ గారి ద్వారా పురస్కారం ఇప్పించి గౌరవించింది. ఇతని అగబత్తుల పుల్లలను తయారు చేసే యంత్రం (పల్లెసృజన కార్యాలయంలో దీనిని చూడవచ్చు) ఇప్పుడిప్పుడే ప్రాచుర్యం పొందుతోంది.

ఇప్పుడు ఈయన చేసిన సౌర శక్తితో పనిచేసే ముగాశిల్కు దారాలు చుట్టే మరియు నేత నేసే యంత్రానికి ఎన్.ఐ.ఎఫ్. 'ఎనర్జీ వర్గం'లో ప్రథమ బహుమతి ఇచ్చి సత్కరించింది. మణిహార్ ఇన్నోవేషన్‌ను దేశమంతా విస్తరింపజేయటానికి ఎన్.ఐ.ఎఫ్. శాయశక్తులా కృషి చేస్తోంది. **(వచ్చే సంచికలో మరికొన్ని బహుమతి పొందిన ఇన్నోవేషన్లు)**

## 16వ చిన్నశోధయాత్ర



**'పల్లెసృజన' నిర్వహిస్తున్న 16వ చిన్నశోధయాత్ర 2015 సెప్టెంబర్, 25 నుండి 27వ తేది వరకు తూర్పుగోదావరి జిల్లాలో జరుగుతుంది. పాల్గొనదలచినవారు 'పల్లెసృజన' కార్యాలయం ద్వారా కాని, వెబ్‌సైట్ www.pallesrujana.org ద్వారాగాని మీ పేర్లు నమోదు చేసుకుని ఈ జ్ఞానయాత్రలో పాల్గొన గలరు.**

'పల్లెసృజన' కార్యాలయం చిరునామా :

**67, రోడ్ నెం. 2, వాయుపురి, సైనిక్‌పురి పోస్టు, సికింద్రాబాద్ – 500 094.**

**ఫోన్ : 040–27111959, సెల్ : 9866 00 1678.**

**కష్టాల సారాంశమే విజయం.**

# సంవేదనతో సాంప్రదాయ జ్ఞానాన్ని ప్రజల క్షేమం కోసం వాడుతున్న యువ రైతు సూర్య



కర్నూలు జిల్లా నంజామల మండలం (కోయిలకుంట్ల తాలూకా)కు చెందిన పివి సుబ్బయ్య, మహేశ్వరిల కుమారుడు జంగిటి సూర్య యాదవ్ కు ఒక అక్క, ఒక చెల్లి. వ్యవసాయ కుటుంబంలో పుట్టిన సూర్య ఐటిఐ (ఎలక్ట్రీషియన్) వరకు చదువుకుని, ఉద్యోగం కోసం వెంపర్లాడక అది వచ్చినప్పుడు వస్తుంది అంతవరకు బలాదూర్‌గా తిరగటం ఇష్టం లేక వ్యవసాయంలో తండ్రికి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రస్తుతం తానే పూర్తిగా వ్యవసాయం నిర్వహిస్తూ వున్నాడు.

తన వ్యవసాయం పనులు చూసుకుంటునే తనకు నచ్చిన ఓ సాధు పుంగవునికి సపర్యలు చేస్తూ ఆయనకు నమ్మిన బంటుగా అతనివద్ద మంచిపేరు సంపాదించుకున్నాడు. ఓరోజు ఆ సాధు పుంగవుడు ఇక తాను ఈ ప్రాంతం వదిలి చాలాదూరం వెళుతున్నాను. నాకు ఇంతవరకు ఎంతో సహకరించిన నీకు కొన్ని రకాల ఆకుల (మూలికల) మహత్తును తెలియజేస్తాను, అవసరమైన చోట వాటిని వాడి నీవు మంచిపేరు తెచ్చుకోమని కొన్ని రకాల ఔషధ మొక్కలను గురించిన సంపూర్ణ సమాచారాన్ని సూర్యకు అందించాడు ఆ సాధుపుంగవుడు. ఈ సాధువు నాకు ఈ ఔషధ మొక్కల గురించి ఎందుకు చెప్పాడో, దానివల్ల ఎవరికి ఏ మేలు జరగబోతుందో అనుకుని వాటిని గురించి క్షుణ్ణంగా తెలుసుకుని, తన మస్తిష్కంలోనే భద్రపరచుకున్నాడు సూర్య.

ఒకరోజు తన గ్రామంలోనే కిరణ్ కుమార్ రెడ్డి అనే తన మిత్రుడు ఆరోగ్యంగా తిరుగాడుతూ అనతి కాలంలోనే శుష్కించి, ఏ పనీ చేయలేని విధంగా తయారై పోవటం తన మనసును కదిలించివేసింది. ఎందరో డాక్టర్లకు చూపించగా ఇది అతి తీవ్రమైన నరాలకు సంబంధించిన వ్యాధి, దీన్నించి కోలుకోవాలంటే చాలా ఖర్చుతో కూడుకున్న పని, పైగా చాలాకాలం వైద్యం చేయాల్సి వుంటుంది అన్నారు. దానికతని స్నేహితుల తల్లిదండ్రులు కుమిలి పోవటం తప్ప ఏమీ చేయలేని స్థితిలో వున్నప్పుడు సూర్య తనకు తెలిసిన మూలికా ఔషధాలతో ఓ మందు తయారు చేసి ఇవ్వటం మొదలు పెట్టాడు. తానే ఆశ్చర్యపోయేలా కేవలం 15 రోజుల పాటు తాను ఇచ్చిన ఔషధంతో తన మిత్రునిలో ఎంతో మార్పును గమనించాడు సూర్య. ఈ ఆయుర్వేద ఔషధం

పైదాకా ఎక్కటానికి శక్తి కావాలి. అది హిమాలయాలైనా సరే, నీ వృత్తిలోనైనా సరే.

హుస్సేనయ్యను చూసిన మరో వ్యక్తి (పేరు చెప్పటానికి ఇష్టపడలేదు) తనకూ మధుమేహం వుందని ఔషధం ఇమ్మనగా అతనికి కూడా ఇచ్చాడు. అయితే ఆ వ్యక్తి ఔషధం వాడగా అతనికి మందు పని చేయలేదు. ఎందుకిలా జరిగిందని వివరాలు కనుగొనగా ఆ వ్యక్తి ఔషధం సేవిస్తున్న సమయంలోనే మధ్యలో ఒకటి రెండుసార్లు మద్యం సేవించాడని గ్రహించాడు. అందుకే ఈ మందు పని చేయలేదేమోనని గ్రహించిన సూర్య మరోసారి ఔషధాన్ని తయారు చేసి ఇచ్చి, పథ్యం విషయం చెప్పి, మరో ముఖ్య విషయం 'మద్యం అస్సలు సేవించ కూడదు' అన్నాడు. సరే ఈసారి కఠినంగా నియమం పాటిస్తానని ఆ వ్యక్తి కఠినంగా సూర్య చెప్పిన పథ్యంతో పాటు మద్యం కూడా సేవించకుండా ఔషధం వాడటంతో అతనికి కూడా మధుమేహం (షుగర్ వ్యాధి) సాధారణ స్థాయికి వచ్చింది.

ఆ తర్వాత ఈ మందు ఇంత బాగా పనిచేస్తుంది అని ఇద్దరు వ్యక్తుల ద్వారా రుజువైంది కదా మధుమేహం లేని వ్యక్తులు వాడితే ఎలా వుంటుందో చూద్దామని తానే సేవించడం మొదలు పెట్టాడు. ఆ ఔషధం వాడిన మరునాటి నుండే తన శరీరంలోని మార్పులకు తానే ఆశ్చర్యపోయాడు. 'ఈ ఔషధం వాడిన తర్వాత తన శరీరంలో రక్తం అత్యంత శక్తివంతంగా ప్రవహిస్తున్న అనుభూతి కలిగింది'. అప్పుడు తన గురువు చెప్పిన మాటలు గుర్తుకు వచ్చాయి. ఆయన చెప్పిన ప్రకారం ఈ ఔషధం రక్తానికి సంబంధించిన ఏ రోగాన్నయినా నయం చేస్తుంది అనిపించింది సూర్యకు. అంటే అతని అభిప్రాయం ప్రకారం ఈ ఔషధం "బ్లడ్





ఇంత అద్భుతంగా పని చేస్తుందా! అని తన మనసులో అనుకున్నాడు. అప్పటినుండి తన వ్యవసాయ పనులతో పాటు ఆయుర్వేదం పై కూడా దృష్టిని సారించి తను నేర్చుకున్న మరికొన్ని ఔషధ మొక్కలతో కొన్ని ప్రయోగాలు చేయటం మొదలు పెట్టాడు సూర్య.

ముందుగా దేశాన్ని పట్టి పీడిస్తున్న 'మధుమేహం' బారినుండి కొందరికైనా విముక్తి కలిగించాలని దానికి సంబంధించిన ఔషధం తయారు చేసే పనిలో నిమగ్నమై మొత్తానికి ఒక ఔషధాన్ని తయారు చేశాడు. ఆ ఔషధం మేడిపండు సైజు ఉండలుగా తయారు చేసి వాటిని 41 రోజులపాటు వాడమని తన గ్రామంలోని 'హుస్సేనయ్య' అనే వ్యక్తికి ఇచ్చాడు. ఈ మందు వాడేటప్పుడు కొంత పథ్యం తప్పనిసరిగా పాటించాలి అని సూచించాడు. ఆ పథ్యం కూడా కఠినమైంది కాదు.... కేవలం "గోంగూర, వంకాయ, ఆలుగడ్డ, పచ్చి కొబ్బెర" ఈ నాలుగింటిని ఈ మందు వాడినన్ని రోజులు అస్సలు తీసుకోకు, అని సలహా ఇచ్చి మందు వాడమని అతనికి ఇవ్వటం జరిగింది. హుస్సేనయ్య అలాగేలెమ్మని, జీవితాంతం మాత్రలు వాడే బదులు 41 రోజులే కదా చూద్దాం, అని పథ్యం కూడా కఠినంగా పాటించి, ఔషధం సేవించడం జరిగింది. తనకే ఆశ్చర్యం కలిగే విధంగా మధుమేహం నియంత్రించడంతో పాటు తన రక్తంలో ఏదో మార్పు కొట్టొచ్చినట్టు కనబడింది, మునుపటికన్నా ఉత్సాహం కూడా పెరిగింది అని చెప్పటంతో హమ్మయ్య తన మందు పని చేసిందని ఎంతో సంతోషించాడు సూర్య.

**విద్యార్థులలో ఉండాల్సిన ముఖ్య లక్షణం ప్రశ్నించటం. వాళ్ళకా అవకాశమివ్వండి.**

క్యాన్సర్''ను కూడా నియంత్రిస్తుందేమో! అన్న అభిప్రాయంతో వున్నాడు. సరే ఈ విషయాన్ని కనుగొనే శక్తిగాని, పరిజ్ఞానం కాని తనకు లేదు దీన్ని గురించిన సమగ్ర సమాచారం ఇవ్వగల వ్యక్తులు ఎవరైనా తారసపడక పోతారా? అనే ఊహల్లో వుండగా 'పల్లెసృజన' గురించిన సమాచారం తెలిసింది సూర్యకు.

'పల్లెసృజన' ద్వారానే తన మందును వెలుగులోకి తీసుకు వస్తే, కేవలం సేవాభావంతోనే పనిచేసే వీళ్లయితేనే తాను అనుకున్న విధంగా మందు ప్రజోపయోగంలోకి వస్తుందని, తనకు కూడా మంచి పేరుతో పాటు సంఘంలో ఒక గౌరవం కూడా లభిస్తుందని గ్రహించి తాను తయారు చేసిన ఈ మందును 'పల్లెసృజన' ద్వారా వెలుగులోకి తీసుకు వస్తున్నాడు.

రక్తానికి సంబంధించిన ఔషధం తనకు తెలిసినంతవరకు విజయవంతంగా పనిచేస్తోంది. దీన్ని గురించిన పూర్తి సమాచారం కనుగొనాల్సిన అవసరం వుంది. అని గ్రహించిన సూర్య అంతటితో ఆగక మరి ఔషధాల వైపు కూడా తన మేధస్సును పయనింపజేస్తున్నాడు. 'బట్టతలపై జుట్టు మొలవటం, బ్లడ్ క్యాన్సర్, గ్యాస్ ట్రబుల్, అన్నం ఆకలి వేయటం, మజ్జుతనం పోవటం, ఇంకా ఎన్నో రకాల రుగ్మతలకు' కూడా ఈ మధుమేహానికి ఇచ్చే మందే పని చేస్తుందని అంటాడు సూర్య.

ఈ ఔషధాన్ని ప్రయోగాత్మకంగా కొందరు వ్యక్తులకు ఇచ్చి పరీక్షించడం జరుగుతోంది, వారి ఆరోగ్యంలో వచ్చిన తేడాలను కూడా గ్రంథస్తం చేస్తున్నాడు. ఈ ప్రయోగాలు విజయవంతమైన తదుపరి 'పల్లెసృజన' వీటిని ప్రజలకు ఈ మందు అందుబాటులోకి తేవడానికి అన్ని ప్రయత్నాలు చేస్తుంది.


## NIF లో మీకు అవసరమైన ఇన్నోవేషన్‌ల అన్వేషణ

నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ గత 14 యేళ్ళుగా సేకరించిన గ్రామీణ ఇన్నోవేషన్లు, సాంప్రదాయ జ్ఞానం ప్రజలందరికీ అందుబాటులో వుండటానికై ఒక వెబ్‌సైట్ తయారు చేసింది. ఈ జ్ఞానమంతా వెబ్‌సైట్ www.nifindia. org లో చూడవచ్చు. అలాగే మీకు ఏ సమస్యకైనా పరిష్కారం ఈ జ్ఞానం కోశంలో వుందో లేదో తెలుసుకోవాలనుకుంటే

**NIF టోల్ ఫ్రీ నెంబర్ 1800 233 5555**

కు కూడా ఫోన్ చేసి తెలుసుకోవచ్చు. కానీ ఫోన్‌లో మాట్లాడాలనుకునేవారు ఇంగ్లీషు లేదా హిందీలో మాత్రమే సంప్రదించవలసి వుంటుంది.

**తెలుగు రాష్ట్రాలకు చెందిన ఇన్నోవేటర్లు తయారు చేసిన ఇన్నోవేషన్లు, 'పల్లెసృజన' చేస్తున్న కార్యక్రమాలను గురించి వివరంగా తెలుసుకునేందుకు www.pallesrujana.org వెబ్‌సైట్‌ను సందర్శించగలరు.**


ఒక దేశం అవినీతి లేకుండా అందమైన ఆలోచనలు కల మేధస్సుతో నిండి ఉండాలంటే నా గట్టి నమ్మకం అది ముగ్గురే చెయ్యగలరు. ఒకరు అమ్మ, రెండు నాన్న, మూడు గురువు.

# నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్ (ఎన్.ఐ.ఎఫ్.) - ఇండియా

స్వయం ప్రతిపత్తిగల సంస్థ, శాస్త్ర సాంకేతిక శాఖ, భారత ప్రభుత్వము

## జాతీయ 10వ ద్వైవార్షిక పోటీలు

### పునాది స్థాయిలో సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలు (ఇన్నోవేషన్లు) మరియు సంప్రదాయ జ్ఞానముల గుర్తింపు

**నేషనల్ ఇన్నోవేషన్ ఫౌండేషన్** (ఎన్.ఐ.ఎఫ్.), 10వ ద్వైవార్షిక పోటీలకై మనదేశం నలుమూలల్లో పునాది స్థాయిలో దాగివున్న సహాయం అందని సాంకేతిక ఆవిష్కరణలను మరియు సంప్రదాయ విజ్ఞానాన్ని వెలుగులోకి తెచ్చేందుకు ఎన్.ఐ.ఎఫ్. కృషి చేస్తోంది. కర్షకులు, కార్మికులు, జాలరివారు, వర్క్‌షాప్ మెకానిక్‌లు, మురికి వాడలలో నివసించువారు, మహిళలు, విద్యార్థులు మరియు సమాజంలోని ఎవరైనను ఈ పోటీలో పాల్గొనవచ్చును. మీయొక్క ఆవిష్కరణలు వ్యవసాయము (పనిముట్లు, యంత్రములు, క్రొత్త పద్ధతులు, కొత్త వంగడాలు మొదలగునవి), గృహోపకరణాలు, రవాణా, ఎనర్జి (శక్తి) ఉత్పత్తి/పరిరక్షణ, పనిభారం తగ్గించటం, మూలికా వైద్యము (మానవ మరియు జంతు సంబంధమైన) మొదలగువాటికి సంబంధించినవై మరియు తక్కువ ఖర్చుతో కూడుకుని ఎక్కువ కాలం మనగలిగి పర్యావరణానికి హానికరం కానివై ఉండాలి. ఈ ఆవిష్కరణలు మీ సొంత సృజనతో ఎటువంటి సాంకేతిక మద్దతు, పర్యవేక్షణ లేకుండా సహాయం/ గుర్తింపు పొందనివై ఉండాలి. మహిళలు మరియు వికలాంగుల యొక్క ఆవిష్కరణలు/ సంప్రదాయ విజ్ఞానానికి ప్రత్యేక బహుమతులు ఇవ్వబడతాయి. చిన్నపిల్లలను (స్కూల్‌కి వెళ్ళేవారు మరియు వెళ్ళనివారు) వారియొక్క సొంత ఆలోచనలను (Original Ideas) పంపమని ప్రోత్సహిస్తున్నాము. సాంకేతిక ఆవిష్కరణలకు సంబంధించిన నమూనాలు (Prototypes), అభివృద్ధి చేయని సృజనాత్మక ఆలోచనలను (Creative ideas) కూడా ఆహ్వానిస్తున్నాము.

వివిధ కేటగిరీలలో బహుమతి ఒక్కటికి రూ. 10,000 నుండి రూ. 7,50,000 వరకు ఉంటుంది. జీవిత కాలపు, జాతీయ మొదటి, రెండవ, మూడవ పురస్కారాలు పొందిన వారికి బహుమతి మొత్తంలో కొంత భాగాన్ని ఉపకార వేతనము (Fellowship) రూపములో (జీవిత కాలపు పురస్కారం పొందిన వారికి 5 సంవత్సరాలు, జాతీయ మొదటి, రెండవ, మూడవ పురస్కారాలు పొందినవారికి వరుసగా 3 సంవత్సరాలు, 2 సంవత్సరాలు, 1 సంవత్సరము) ఇస్తారు. మొత్తము బహుమతిలో పదిహేను శాతం (15%)ను ఆవిష్కరణకర్త(లు) వారి సమాజ సంక్షేమానికి మరియు ప్రకృతికిసంబంధించిన కార్యక్రమాలలో వినియోగించవలసి ఉంటుంది.

పునాది స్థాయిలో ఆవిష్కరణలను మరియు సంప్రదాయ విజ్ఞానాన్ని ప్రోత్సహిస్తున్న వ్యక్తులకు, సంస్థలకు విలేఖరులకు మరియు ప్రజల యొక్క విజ్ఞానానికి/ సృజనాత్మకతకు విలువను జోడించి ప్రభావితం చేస్తున్న నిపుణులకు **ప్రత్యేక గుర్తింపు** ఉంటుంది. వ్యక్తులు లేదా సంస్థలు వారి ఆవిష్కరణలు ఎన్నయినా **31 మార్చి, 2017** లోగా మాకు చేరేలా పంపండి.

**మీ ఆవిష్కరణలను పంపవలసిన చిరునామా :**

**National Innovation Foundation-India, Satellite Complex,**
**Premchand Nagar Road, Ahmedabad -380 015, Gujarat**
**Phone: (079) 26732456, 2095, Fax: (079) 26731903,**
**Email: campaign@nifindia.org,**
**Website: www.nif.org.in**

**గమనిక :** వృత్తిపరమైన నేపథ్యం/ అనుభవం ఉన్నవారు మరియు వృత్తివిద్యా కోర్సులలో ఉన్న విద్యార్థులు ఆవిష్కరణలు / ప్రతిపాదనలు పంపుటకు అర్హులు కారు. అయితే పునాది స్థాయిలో ఆవిష్కరణలకు విలువను జోడించుటకు వారి సేవలను ఎన్.ఐ.ఎఫ్. ఆహ్వానిస్తోంది. అర్హతలు మరియు సూచనలకు సంబంధించి మరిన్ని వివరాలకు వెబ్‌సైట్ **http://www.nif.org.in/announcement**.చూడండి.

ప్రేమించటానికి ఈ జీవితకాలం సరిపోదు. మరి ద్వేషించటానికి మనుషులకి సమయం ఎక్కడ్నించి వస్తుందో?




# 'పల్లెసృజన' ప్రగతి

**మీతో పంచుకుని ఆనందించేందుకు కొన్ని విశేషాలు....**

2014-15 సంవత్సరంలో 'పల్లెసృజన' స్వచ్ఛంద కార్యకర్తలు అందించిన సహకారంతో ఉభయ తెలుగు రాష్ట్రాల్లోని 'పునాది స్థాయి సృజన'లను మీకందించే క్రమంలో జరిగిన కొన్ని ముఖ్య ఘట్టాలను మీతో పంచుకోవటం మాకు ఆనందం కలిగించే విషయం. ఈ ఘట్టాలు సమాజానికి కొంత సమాచారం అందించటంతో పాటు పునాది స్థాయి ఇన్నోవేటర్లకు కొంత ప్రోత్సాహకరంగా వుంటుందని ఆశిస్తున్నాం. ఇక్కడ వివరిస్తున్న సంఘటనలన్నీ పూర్తిగా 'పల్లెసృజన' వాలంటీర్ల విజయాలుగానే మేము భావిస్తున్నాము.

**విదేశీ ప్రముఖులతో సంధానం :**

✤ జపాన్ మరియు కొరియా దేశాలకు చెందిన తొమ్మిది బృందాలు 'పల్లెసృజన' తో మమేకమై పరస్పర సంబంధాలను కొనసాగిస్తు న్నాయి.

✤ ఈ బృందాలు ఒక రోజంతా మన ఇన్నోవేటర్లయిన 'చింతకింది మల్లేశం, బొమ్మగాని మల్లేశంలను వారి గ్రామాలలోనే కలిసి ఆసు యంత్రం, సోలార్ స్ప్రేయర్‌ల తయారీ విధానాన్ని పరిశీలించి ప్రశంసించారు.

✤ మధ్యాహ్నం నుంచి గ్రామాల్లోని పోచంపల్లి చేనేత కార్మికుల జీవన విధానం, వారి మెళకువలను, చేనేత విధానాలను పరిశీలించి వారికి 'పల్లెసృజన' చేసున్న సేవలను కొనియాడారు.

✤ ప్రత్యేకత కలిగిన ఈ చీరల డిజైన్లను ఎంతో ఆసక్తితో గమనించే అవకాశం కలగటంతో వారు ఎంతో ఆనందించారు.

✤ కొన్ని ఆసు యంత్రాలను, సోలార్ స్ప్రేయర్లను ఇన్నోవేటర్ల వద్ద కొని అవసరమైన ఆ ప్రాంత చేనేత కార్మికులకు, పేద రైతులకు సహృదయంతో అందించటం జరిగింది.

✤ ఈ సంధానంతో ఇద్దరు ఇన్నోవేటర్లు, కొంతమంది రైతులు, చేనేత కార్మికులు ఆర్థికంగా లాభపడటం 'పల్లెసృజన' కు ఎంతో సంతృప్తినిచ్చింది.

**ఇన్నోవేటర్లకు జాతీయ స్థాయిలో గుర్తింపు :**

✤ 2014 సంవత్సరానికి గాను ఇన్నోవేటర్ గోదాసు నర్సింహకు "నారమ్" సంస్థ ఆధ్వర్యంలో దక్షిణాదికి చెందిన 'ఎన్.ఎ.ఐ.పి., ఐ.సి.ఎ.ఆర్., జిఓ.ఐ' సంస్థలు "2014 సంవత్సర ప్రత్యేక వ్యవసాయ సాంకేతిక నిపుణుడి" పేరుతో సత్కరించాయి.

✤ ఇన్నోవేటర్లయిన 'పందిరి పుల్లారెడ్డి, సయ్యద్ సుభాని, బొమ్మగాని మల్లేశ్, మహిపాల్ చారి' తదితరులు స్థానిక సంస్థలచే సత్కరించబడ్డారు.

**ఒక మిలియన్ పునాది స్థాయి ఆలోచనలు :**

✤ జవహర్‌లాల్ టెక్నాలజీ విశ్వవిద్యాలయంకు చెందిన 'ఆచార్య ఎ.ఆర్.కె. ప్రసాద్' గారి ప్రోత్సాహంతో పల్లెసృజన ఒక మిలియన్ "పునాదిస్థాయి ఆలోచనలు" ఒక వంద కళాశాలలకు చెందిన 100 మంది విద్యార్థుల సహాయంతో సేకరించడానికి నాంది పలికింది.

✤ పది ఇంజనీరింగ్ కళాశాలల్లో "తెలుగు ఇన్నోవేటర్లు వారి ఇన్నోవేషన్లు" గురించి వివరించే ఒకరోజు వర్క్‌షాప్‌లను నిర్వహించింది. ఈ వర్క్‌షాప్‌ల వల్ల ఇంజనీరింగ్ విద్యార్థులు పుస్తకాలకే పరిమితమైన ఇన్నోవేషన్లను వదిలి నిజ జీవితంలో సమాజానికి అవసరమైన ఇన్నోవేషన్ల అభివృద్ధిపై తమ ప్రాజెక్టు వర్క్‌లు చేయాలన్న ఆలోచనకు రావటం శుభపరిణామం.

**'పల్లెసృజన' ద్వైమాసిక పత్రిక ప్రతి తెలుగు గ్రామానికి వెళ్ళేందుకు "జ్ఞానయజ్ఞం" :**

✤ ఉభయ తెలుగు రాష్ట్రాలలోని ప్రతి గ్రామానికి "పల్లెసృజన" ద్వైమాసిక పత్రికను అందించాలన్న తలంపుతో తలపెట్టిన "జ్ఞానయజ్ఞం" ప్రారంభమైంది.

✤ సంవత్సరానికి కేవలం రూ. 200లతో గ్రామానికి ఒక సంవత్సరం పాటు అందేలా ఉభయ రాష్ట్రాల్లోని 23 వేల గ్రామాలకు అందించాలని లక్ష్యంతో ప్రారంభించిన జ్ఞానయజ్ఞం లో డా. చదలవాడ నాగేశ్వర రావు, డా. సుధ దంపతులు 972 గ్రామాలకు తమ సహకారంతో అందించే ఏర్పాటు చేయటంతో ప్రారంభమై అనేకమంది సహృదయుల సహకారంతో ప్రస్తుతం ఒక సంవత్సరం పాటు 2000 గ్రామాలకు 'పల్లెసృజన' అందుతోంది.

**చిన్న శోధయాత్ర :**

✤ 'గ్రామాలు జ్ఞాన దేవాలయాలు' అన్న నినాదంతో ప్రారంభించిన 'పల్లెసృజన చిన్నశోధయాత్ర' గత మూడు సంవత్సరాలుగా అనేక మంది నిష్ణాతులు, విద్యార్థులు, సంఘ సేవకులు మరియు మహిళల సౌజన్యంతో నిరాఘాటంగా సాగుతోంది.

✤ ఇప్పటివరకు ఉభయ రాష్ట్రాల్లోని 14 జిల్లాలలో 15 చిన్న శోధయాత్రలను నిర్వహించడం జరిగింది. శోధయాత్రికుల మనో భావాలను 'పల్లెసృజన వెబ్‌సైట్'లో ద్వారా ప్రజలకు అంద జేస్తున్నాము.

✤ ఇది నిరంతర ప్రక్రియ మాత్రమే కాదు, సమాజం ఎంతో ఆప్యాయంగా స్వాగతించిన కార్యక్రమం. ఈ యాత్రలో 2020 సంవత్సరం లోపుగా 5 వేలమంది యాత్రికులు పాల్గొనేలా చేయాలని

**మా కలలు నిజం కావాలంటే మీ సహకారం కావాలి.**

**ప్రోత్సహించండి - పాల్గొనండి - ఆవిష్కరించండి.**

**- బ్రిగేడియర్ పి. గణేశం,** అధ్యక్షులు,
పల్లెసృజన సంఘం.

**లక్ష్యం లేకపోవటం కన్నా పెద్ద నేరం ఏదీ ఉండదు.**

# జ్ఞాన యజ్ఞ ఫలితాలివిగో..... మీ గ్రామ 'పల్లెసృజన' సభ్యత్వాన్ని కొనసాగించండి

'పల్లెసృజన' చేస్తున్న జ్ఞానయజ్ఞం గురించి చేసిన విజ్ఞప్తి చూసి ఎందరో సహృదయులు స్పందించారు. గత సంచికలో వివరించినట్లుగా కొన్ని గ్రామాలకు సహృదయుల సౌజన్యంతో 'పల్లెసృజన' పత్రిక ఒక సంవత్సరం పాటు అందుతుంది. పత్రిక పంపించిన కవరుపై అతికించిన మీ చిరునామా పైన మీకు ఎంత సమయం వరకు పత్రిక అందుతుందో తెలియజేసే తేదీ వుంటుంది. ఆ తర్వాత మీకీ పత్రిక ఉపయోగకారి అనుకుంటే మున్ముందు మీకు అందటానికి చందాను కొనసాగించుకోగలరని కోరుతున్నాము.

ఈ క్రింద తెలిపిన గ్రామాలకు సద్భావనతో ఇచ్చిన సభ్యత్వం అక్టోబర్, 2010తో పూర్తవుతుంది. తదుపరి మీరు తగిన చందాను పంపించి, పల్లెసృజన పత్రిక నిర్విఘ్నంగా వచ్చేట్టుగా చేసుకొనగలరు. చందా వివరాలు ఈ పత్రిక వెనక పేజీలో ప్రచురించాం.

-ఎడిటర్.

**రంగారెడ్డి జిల్లా**

**బంట్వారం మండలం:**

1. బంట్వారం
2. బర్వాడ
3. బీరోలు
4. బొప్పనారం
5. జిన్నారం
6. కనకనాలపల్లె
7. కరీంపూర్
8. కొత్తపల్లె
9. మాలసోమారం
10. మోతుకుపల్లె
11. నగ్గాన్‌పల్లె
12. రాంపూర్
13. రోంపల్లె
14. సల్బత్తాపూర్
15. తుర్మామిడి
16. యాచారం
17. ఎంకెపల్లె
18. యెన్నారం

**ఘట్కేసర్ మండలం:**

1. అంకుశాపురం
2. ఔశాపురం
3. బోడుప్పల్
4. చేగిరాల
5. చౌదర్‌గూడ
6. ఏదులాబాద్
7. ఘన్‌పూర్
8. ఘట్‌కేసర్
9. ఇస్మాయిల్‌ఖాన్‌గూడ
10. కాచివాని శింగారం
11. కొండాపూర్
12. కొర్రెముల్

**బషీరాబాద్ మండలం:**

1. బషీరాబాద్
2. దామర్చేడు
3. ఎక్మాయి
4. గొట్టిగ
5. ఇందర్‌చేడ్
6. జీవాంగి
7. ఖాసింపూర్
8. కొర్విచేడ్
9. కైద్గిర
10. మైల్వార్
11. మంథంగౌడ్
12. మంతట్టి
13. నావల్గ
14. నీలపల్లె
15. పర్వతపల్లె
16. రెడ్డిఘన్‌పూర్

**చేవెళ్ళ మండలం:**

1. అల్లవాడ
2. ఆలూర్
3. అంతారం
4. బస్తేపూర్
5. చాన్వెల్లి
6. చేవెళ్ళ
7. దామెర్గిద్ద
8. దేవరంపల్లి
9. దేవుని ఎర్రవల్లి
10. గొల్లపల్లి
11. గుండాల్
12. ఇబ్రహీంపల్లి
13. కమ్మెట్ట
14. కొండవాడ
15. ఖానాపూర్
16. కౌకుంట్ల
17. కుమ్మెర
18. మల్కాపూర్
19. మీర్జాగూడ
20. ముడిమ్యాల్
21. న్యాలట
22. ఓరెల్ల
23. పాల్గుట్ట
24. పామెన
25. రామన్నగూడ
26. రావులపల్లి (ఖుర్ద్)

**నల్గొండ జిల్లా**

**కోదాడ మండలం:**

1. అమీనాబాద్
2. అనంతగిరి
3. భీక్యాతాండ
4. బొజ్జగూడెం
5. చిమిర్యాల
6. దోర్నకుంట
7. ఎర్రారం
8. గణపవరం
9. గోలితాండ
10. గండ్ర్యాల
11. గుడిబండ
12. కాపగాలు
13. ఖానాపురం
14. కిష్టాపురం
15. కోదాడ
16. కొమరబాద్
17. కొత్తగూడెం
18. కూచిపూడి
19. కూచిపూడి తాండ
20. లక్కారం
21. మొగలాయికోట
22. నల్లబండగూడెం
23. రామలక్ష్మీపురం
24. రెడ్లకుంట

**వరంగల్ జిల్లా**

**పర్కాల మండలం:**

1. పెద్దరాజిపేట
2. ముస్త్యాలపల్లె
3. ధర్మారం
4. సీతారాంపురం
5. బెల్లెం
6. చెర్లపల్లె
7. వెంకటేశ్వరపల్లె
8. నాగులపల్లె
9. మెట్టుపల్లి

**ఆత్మకూరు మండలం:**

1. అగ్రంపహాడ్
2. అక్కంపేట్

**మెదక్ జిల్లా**

**అల్లాదుర్గ్ మండలం:**

1. అల్లాదుర్గ్
2. అప్పాజిపల్లె
3. భాహిరాన్‌దిబ్బ
4. బిజిలీపూర్
5. చేవెళ్ళ
6. చిల్వేరు
7. గాడి పెద్దాపూర్
8. గొర్రెకల్
9. కైదాంపల్లి
10. కేరూర్
11. మహమ్మదాపూర్
12. మార్వెల్లి
13. ముప్పారం
14. ముస్లాపూర్
15. నాగులపల్లె
16. పాల్వట్ల
17. పెద్దాపూర్
18. పోతులబోగుడ
19. రాంపూర్
20. రెడ్డిపల్లి
21. వెంకట్రావ్‌పేట
22. వాట్పల్లె

**ఆందోళ్ మండలం:**

1. అక్షణపల్లె
2. అల్మాయిపేట్
3. ఆందోళ్
4. అన్నాసాగర్
5. చింతకుంట
6. డాకూర్
7. జోగిపేట్
8. కిచ్చనపల్లె
9. కోడెకల్
10. మన్సాన్‌పల్లె
11. నండ్లాపూర్
12. నీర్డిగుట్ట
13. పోసానిపేట్
14. పోతరెడ్డిపల్లె
15. రాంసాన్‌పల్లె

**చేతకాదని ఎప్పుడూ చేతులెత్తేయకూడదు. సమస్యలు మనల్ని ఓడించనీయకూడదు.**

16.రోళ్ళపహాడ్

**గుంటూరు జిల్లా**

**అమరావతి మండలం:**

1. అమరావతి
2. అత్తలూరు
3. ధరణికోట
4. దిడుగు
5. ఎండ్రోయి
6. ఎనికపాడు
7. జూపూడి
8. కర్లపూడి
9. లేమల్లె
10. లింగాపురం
11. మల్లాడి
12. మండెపూడి
13. మునగోడు
14. ముత్యపాలెం
15. నెమలికల్లు
16. నూరుకుళ్ళపాడు
17. పెద్దమద్దూరు
18. ఉంగుటూరు
19. వైకుంఠాపురం

**అమృతలూరు మండలం:**

1. అమృతలూరు
2. బోడపాడు
3. గోవాడ
4. ఇంటూరు
5. కోరుతాడిపర్రు
6. కూచిపూడి
7. మొప్పారు
8. ముల్పూరు
9. పంచలవరం
10. పెదపూడి
11. ప్యాపర్రు
12. తురుమెళ్ళ
13. వామనగుంటపాలెం
14. యలవర్రు

**అచ్చంపేట మండలం:**

1. అంబడిపూడి
2. అచ్చంపేట
3. బంగారు తాండ
4. చల్లగరిగ
5. చిగురుపాడు
6. చింతపల్లి
7. గ్రధసిరి
8. కస్టాల
9. కోగంటివారిపాలెం
10. కొండూరు
11. కోనూరు
12. మండిపూడి
13. మిట్టపాలెం
14. నీలేశ్వరపాలెం
15. ఓర్వకల్లు
16. పెదపాలెం

**రేపల్లె మండలం:**

1. అరవపల్లి
2. బేతపూడి
3. బొందలగరువు
4. ఛత్రగడ్డ
5. చెన్నుపల్లివారిపాలెం
6. గంగాడిపాలెం
7. గుడ్డికాయలంక
8. కైతెపల్లి
9. కామరాజుగడ్డ
10. కామరాజుగడ్డ సౌత్
11. కరుమూరు
12. లంకెవానిదిబ్బ
13. మొల్లగుంట
14. మొర్లవారిపాలెం
15. నల్లూరిపాలెం
16. నల్లూరు
17. నల్లూరు నార్త్
18. నల్లూరు సౌత్
19. పెనుమూడి
20. పేటేరు
21. పీరట్లంక
22. పోతుమేసరక
23. రాజుకలవ
24. సింగుపాలెం
25. తుమ్మల
26. సోడాయపాలెం
27. ఉప్పుడి
28. వడ్డివారిపాలెం
29. విశ్వేశ్వరం

**వినుకొండ మండలం:**

1. అందుగులపాడు
2. భారతపురం
3. బ్రాహ్మణపల్లి
4. చత్రగడ్డపాడు
5. చీకటీగలపాలెం
6. దొండపాడు
7. ఏనుగుపాలెం
8. గోకనకొండ
9. గోనుగుంట్లవారిపాలెం
10. హస్సనాయుడుపాలెం
11. జలాల్‌పాలెం
12. కొప్పుకొండ
13. నదిగడ్డ
14. నాగులవరం
15. నరగాయపాలెం
16. నీలగంగవరం
17.. పెదకంచెర్ల
18. పెరుమాళ్ళపల్లి
19. పిట్టంబండ
20. శివపురం
21. తిమ్మాయపాలెం
22. ఉమ్మడివరం
23. ఉప్పరపాలెం

**ఆదిలాబాద్ జిల్లా**

**ఆదిలాబాద్ మండలం:**

1. అంకోలి
2. అనుకుంట
3. ఆర్లి
4. బట్టిసావర్‌గోన్
5. భీమ్‌సేరి
6. చంద
7. చించుఘాట్
8. జమ్డాపూర్
9. కచ్‌కంటి
10. ఖానాపూర్
11. ఖందాల
12. కుంభాజిహేరి
13. లండసాంగ్వి
14. లోకారి
15. మావల

**మహబూబ్‌నగర్ జిల్లా**

**అచ్చంపేట మండలం:**

1. అచ్చంపేట
2. అక్కారం
3. బోల్గట్టు
4. బొమ్మన్‌పల్లి
5. చందాపూర్
6. చెన్నారం
7. చౌటుపల్లి
8. దేవుల్‌తాండ
9. ఘన్‌పూర్
10. గుంపన్‌పల్లి
11. ఐనోలు
12. లక్ష్మాపూర్
13. లింగోటం
14. మన్నెవారిపల్లి
15. నడింపల్లి
16. పోల్కంపల్లి
17. పూలజల
18. రంగాపూర్
19. సిద్ధాపూర్
20. శింగారం

**పశ్చిమగోదావరి జిల్లా**

**నిడదవోలు మండలం:**

1. అట్లపాడు
2. డి. ముప్పవరం
3. గోపవరం
4. జీడిగుంట
5. కాలవచెర్ల
6. కంసలిపాలెం
7. కాటకోటేశ్వరం
8. కోరుమామిడి
9. కోరుపల్లి
10. మనిపల్లి
11. పండాలపురం
12. పెండ్యాల
13. పురుషోత్తంపల్లి
14. రావిమెట్ల
15. శెట్టిపేట
16. సామిసిరిగూడెం
17. శింగవరం
18. తాడిమెళ్ల
19. తల్లపాలెం
20. తిమ్మరాజుపాలెం
21. ఉనకరమిల్లి
22. విజ్జేశ్వరం

**తణుకు మండలం**

1. దువ్వ
2. కొమరవరం
3. కోనాల
4. మహాలక్ష్మిచెరువు
5. మండపాక
6. ముద్దాపురం
7. పైడిపర్రు
8. తేతలి
9. వీరభద్రాపురం
10. వేల్పూరు
11. వెంకట్రాయపురం
12. ఎర్రాయిచెరువు

**ఉండ్రాజవరం మండలం:**

1. చిలకపాడు
2. చివతం
3. దమ్మేను
4. కె.సవరం
5. కల్దారి
6. మోర్త
7. పాలంగి
8. పలశపూడి
9. సత్యవాడ
10. సూర్యారపాలెం
11. తాడిపర్రు
12. ఉండ్రాజవరం
13. వెలగదుర్రు
14. వల్దూరు
15. వెలివెన్ను
16. ఉండ్రాజవరం

**ఒక్కొక్కప్పుడు బడి మానేసి స్నేహితులతో షికారుకెళ్ళడమే మంచిదేమో. ఎందుకంటే ఎదిగాక అనిపిస్తుంది.... నాకొచ్చిన మార్కులలో ఆనందం లేదు, కానీ నా జ్ఞాపకాలలో ఆనందం ఉంది అని.**

## స్పందన

**బ్రిగేడియర్ గణేశం గారికి,**

నమస్కరించి వ్రాయునది, తమరు నడిపిస్తున్న 'పల్లెసృజన' మా అందరికి సృజన స్ఫురించేవిధంగా ఉన్నది. మాలో కొందరిలో కొత్త కొత్త ఆలోచనలు స్ఫురిస్తున్నప్పుడు ఎవరి సహాయం కోరాలి, ఎవరితో చర్చించాలి అన్న విషయం మాకు తెలిసేది కాదు. నాకు సంవత్సరం క్రితం పల్లెసృజన గురించి తెలియదు. ఒకరోజు ఈనాడు ఆదివారం స్పెషల్ పేజిలో మన పల్లెసృజన గురించి తెలిసింది. అప్పుడే పల్లెసృజన చందాదారునిగా చేరను. అలాగే పాత సంచికలు కూడా తెప్పించుకున్నాను. మన సంచిక ఎప్పుడు వస్తుందా అని ఎదురు చూస్తూ వుంటాను కొత్త విషయాలు తెలుసుకోవడం కోసం.

అలాగే మాలో మెదిలిన ఆలోచనను మీముందు ఉంచుతున్నాను. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చెరువుల పూడిక తీసే పనులు చేపట్టడం ఎంతో సంతోషదాయకం. కాని, చెరువులలో మట్టి తీయడం సులువు. రిజర్వాయర్లలోని పూడిక మట్టిని తీయటం కష్టం.

నాకు వచ్చిన ఆలోచనను మీముందు ఉంచుతున్నాను. రిజర్వాయర్లలో నీరు ఉండగా ఆ మట్టిని కదిపితే... అంటే కవ్వంతో మజ్జిగ చిలికినట్టు నీటిని చిలకడం ద్వారా ఒండ్రుమట్టి నీటిలో కలిసిపోయి పొలాలకు వెళ్ళే నీటి గుండా వెళ్ళి ఆ ఒండ్రుమట్టి పొలాలకు చేరుతుంది. ఇలా చేయటం వల్ల ఒండ్రుమట్టి వల్ల పొలాలకు మంచి ఎరువులా పనిచేయటంతో పాటు, రిజర్వాయర్లలో మట్టి పేరుకు పోకుండా వుంటుంది. ఎందుకంటే వాగులు, వంకలలో ఒండ్రు మట్టి పేరుకపోదు, కేవలం ఇసుక మాత్రమే మేటలు వేస్తుంది. కాబట్టి ఒండ్రుమట్టి నేరుగా పొలాలకే చేరుకుంటుంది. ఒకవేళ కాలువలలో అక్కడక్కడా ఒండ్రుమట్టి పేరుకుపోయినా దాన్ని తీయటం సులభం కదా. రిజర్వాయర్లు ఆరోగ్యంగా ఉంటాయి.

ఇలా రిజర్వాయర్లలో పూడిక తీసే ఆలోచనను మన ఇన్నోవేటర్లు ఎవరైనా తయారు చేయగలరేమోనని 'పల్లెసృజన' వేదికగా తెలియజేస్తున్నాను. దయచేసి మన ఇన్నోవేటర్లతో ఈ ఆలోచన చేయించగలరు. నమస్కారం.

**– పెద్ది వెంకటేశం,** కడవెర్గు గ్రా., చేర్యాల మండలం, వరంగల్ జిల్లా. ఫోన్ : 98490 62303

**వెంకటేశం గారు,**

మీ అభిమానానికి ధన్యవాదాలు. సంవేదనతో సమాజానికి లాభం కలగాలన్న సదుద్దేశ్యంతో మీరు పంపిన ఆలోచన చాలా చక్కటిది. మన రిజర్వాయర్లలోనున్న పూడిక తీయటం ఎలా అన్న క్లిష్ట సమస్యను మీరు పల్లెసృజన పాఠకుల దృష్టికి తీసుకువచ్చినందుకు అభినందనలు. పాఠకులనుండి మీ సమస్యకు పరిష్కారాలను ఆహ్వానిస్తున్నాం. ఈ చర్చను కొనసాగించడానికై 'పల్లెసృజన' పాఠకుల ఆలోచనలను ప్రచురించటానికి సిద్ధంగా ఉంది. మీకు కృతజ్ఞతలు. **– ఎడిటర్.**

ఎడిటర్ గారికి,

పల్లెసృజన చదువుతుంటే మాకు ఆనందంగా ఉంది. మా బృందం సమాజ సేవలో ఎన్నో కార్యక్రమాలు చేపడుతున్నాం. 'పల్లెసృజన'లో ప్రచురించిన ఆలోచనలు, వాటి పరిష్కారాలు మా కార్యాన్ని సులభతరం చేస్తున్నాయి. మీతో కలిసి మా సమాజ సేవలో అన్వయం చేసుకునే కొత్త ఆలోచనల గురించి చర్చించి ముందుకు సాగాలని ఉంది. తప్పకుండా త్వరలో కలుద్దాం. **– కృష్ణారెడ్డి,** వివేకానందనగర్, కూకట్‌పల్లి, హైదరాబాద్.

**కృష్ణారెడ్డి గారికి,**

పల్లెసృజన చేస్తున్న కృషి మీకు నచ్చినందుకు, పల్లె పరిష్కాలను మీ సమాజసేవకు ఉపయోగకరంగా ఉంటాయన్న భావానకు మా కృతజ్ఞతలు. సమాజ సేవలో నిమగ్నమైన మీ బృందాన్ని పల్లెసృజన హృదయపూర్వకంగా సంప్రదింపులకు ఆహ్వానిస్తోంది. **– ఎడిర్**

**ఒక మంచి పుస్తకం వందమంది స్నేహితులతో సమానం. కానీ ఒక మంచి స్నేహితుడు ఒక గ్రంథాలయంతో సమానం.**

# అమ్మకానికి సిద్ధంగా వున్న గ్రామీణ శాస్త్రవేత్తల ఇన్నోవేషన్లు



## ఇటుకల తయారీ పరికరం

గుంటూరు జిల్లా అమరావతి నివాసి చంద్రశేఖర్ తయారు చేసిన ఈ ఇటుకల తయారీ యంత్రానికి ఎలాంటి ఇంధనమూ అవసరం లేదు. ఇద్దరు లేదా ముగ్గురు వ్యక్తులు కలిసి రోజుకు 10 వేల ఇటుకలు తయారు చేయవచ్చు. ఇది మామూలుగా 5 మంది సభ్యులు గల కుటుంబం రోజుకు తయారు చేసే 3 వేల ఇటుకలకంటే మూడు రెట్లు ఎక్కువ. పేదలకు ఇటుక తయారీలో ఈ యంత్రం వల్ల కలిగే లాభాన్ని గుర్తించి జాతీయ స్థాయిలో ఈ సాధనానికి రాష్ట్రపతి బహుమతిని ఇవ్వబడింది.

## ముక్కుకు ఫిల్టర్

**ముక్కు ఫిల్టర్ :** వాతావరణ కాలుష్యం వల్ల మనం పీల్చే గాలి వలన ఎన్నో రోగాలకు గురవుతున్నాము. దీని నివారణకు ముక్కుపై బట్టను కట్టుకుని కొందరు తాము పీల్చే గాలిని నియంత్రిస్తున్నారు. అది కొందరికి ఇబ్బందిగా వుంటుంది. దీని నివారణకు నిజామాబాద్ జిల్లాకు చెందిన భూమయ్యచారి ముక్కు లోపలే ఇమిడే విధంగా ఒక ఫిల్టర్‌ను తయారు చేశాడు. ఇది వాడిన వారు చాలా బావుందని కితాబునిచ్చారు.



## బిస్కట్లు తయారు చేసే చిన్న ఓవెన్



రాజమండ్రికి చెందిన చిడిపి నాగభూషణం తయారు చేసిన ఈ చిన్న ఓవెన్‌తో ఇంట్లోనే బిస్కట్లు, కేకులు ఇంట్లోనే వంట చేసుకునే స్టౌపైన తయారు చేసుకోవచ్చు. దీంతో తాజాగా కుటుంబానికి అవసరమైన బిస్కట్లు, కేకులు తయారు చేసుకోవటమే కాకుండా చిన్న తరహా వ్యాపారం కూడా చేసుకోవచ్చు.

పైన పేర్కొన్న పరికరాలు కావలసిన వారు సంప్రదించవలసిన చిరునామా :
**క్రియేటివ్ మైండ్స్**, ఇంటి నెం. 67, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్, సికింద్రాబాద్ – 500094.
**ఫోన్ : 040-27111959, మొబైల్ : 96528 01700**

# పల్లెసృజన

## పాత సంచికలు కావాలా?

ఒక్కో సంచిక రూ. 30/-లు మాత్రమే



























## చందా వివరాలు

| వివరములు | వ్యక్తిగతం | సంస్థ/లైబ్రరీ |
|---|---|---|
| సంవత్సరానికి | 200/- | 800/- |
| రెండు సంవత్సరాలకి (ఒక పాత సంచిక ఉచితం) | 350/- | 1,400/- |
| మూడు సంవత్సరాలకి (రెండు పాత సంచికలు ఉచితం) | 500/- | 2,000/- |
| ఐదు సంవత్సరాలకి (నాలుగు పాత సంచికలు ఉచితం) | 800/- | 3,200/- |

పల్లెసృజన చందాదారులు కండి, పల్లె జ్ఞానాన్ని వ్యాపింపజేయండి. చందాదారులుగా చేరాలనుకున్నవారు ఈ క్రింది చిరునామాకు మీ యం.ఓ.లు పంపండి. మీ చిరునామా స్పష్టంగా వ్రాయటం మరవకండి.

పల్లెసృజన, 102, వాయుపురి, సైనిక్‌పురి పోస్ట్,
సికింద్రాబాద్ - 500 094. ఫోన్ : 040-27111959, సెల్ : 9866 00 1678

E-mail : anchor@pallesrujana.org Visit us : www.pallesrujana.org

లేదా నేరుగా ఈ బ్యాంక్ అకౌంట్‌లో జమ చేయండి.
మీ చిరునామాను స్పష్టంగా మాకు వ్రాసి పంపండి లేదా యస్.యం.యస్. లేదా ఇ-మెయిల్ చేయండి.

M/s Pallesrujana, Syndicate Bank, Sainikpuri, Secunderabad.
SB A/c No. 30232200019150, IFS Code : SYNB0003023

Narendra Grafix, Hyd. Ph.: 81257 99904